

అయ్యో తల్లీ..!

- కొడుకు, కూతురుతో కలసి తల్లి ఆత్మహత్య
- చావుకు కారణం భర్త, అత్త, ఆడపడుచే
- సూసైడ్‌నోట్‌లో వెల్లడి







వల్లూరు, ఏప్రిల్ 29: భర్తతో కలిసి జీవించాలనుకుంది. కాపురానికి తీసుకుపోకపోతే.. తమ ఇద్దరు బిడ్డలను పోషించేందుకు భరణమైనా ఇవ్వమని కోరింది. ఆ మేరకు కోర్టు తీర్పు ఇచ్చినా.. భర్త భరణం ఇవ్వలేదు.. పెళ్లినాడు పుట్టింటివారు పెట్టిన నగలూ లాక్కున్నారు. 15 సంవత్సరాల పాటు న్యాయం కోసం పోరాడింది.. కోర్టులు పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరిగి విసిగిపోయిన ఆ తల్లి.. తన ఇద్దరు బిడ్డలతో కలసి ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె చనిపోవడానికి ముందు అన్నకు పంపిన వాయిస్ మెసేజ్, సంఘటన స్థలంలో దొరికిన సూసైడ్ నోట్‌లో తెలిపిన మేరకు..

చెన్నూరు మండల కేంద్రం దొరల పుల్లయ్యగారి వీధికి చెందిన ఉమామహేశ్వరికి కడప సమీపంలోని చలమారెడ్డిపల్లెకు చెందిన శ్రీహరితో 19 ఏళ్లకిందట 25 తులాల బంగారు, రూ.2.5లక్షలు నగదు ఇచ్చి వివాహం చేశారు. వీరు కడప ఎన్జీవో కాలనీలో నివాసం ఉండేవారు. వారికి ఒక కుమారుడు, కుమార్తె. నాలుగేళ్ల అనంతరం భర్త కువైత్ వెళ్లాడు. అప్పటి నుంచి ఉమామహేశ్వరికి అత్త, ఆడబిడ్డ వేధింపులు కొనసాగాయి. ఈ క్రమంలో ఒకరోజు ఆడపడుచు ఇంట్లో ఒక చైన్ చోరీ అయింది. ఉమామహేశ్వరినే దీనిని చోరీ చేసిందని ఆరోపిస్తూ అత్త, ఆడపడుచు కలసి తల్లీ బిడ్డలను చెన్నూరులోని పుట్టింటిలో వదిలేశారు. అప్పటి నుంచి ఆమె తన పిల్లలతో కలిసి అన్న రాజేంద్రప్రసాద్ ఇంట్లో ఉంటున్నారు. కాగా.. ఆమె పుట్టింటికి వెళ్లాక భర్త శ్రీహరి నుంచి ఎటువంటి ఫోను కానీ, ఉత్తరాలు కానీ సమాచారం రాలేదు. కొంతకాలం తరువాత భర్త కువైత్ నుంచి వచ్చినా భార్యాపిల్లలను తీసుకెళ్లలేదు. దీంతో ఉమామహశ్వరి పోలీసులను ఆశ్రయించడంతో వారు ఇరువురికీ కౌన్సెలింగ్ ఇచ్చారు. దీంతో శ్రీహరి తన భార్యను కాపురానికి తీసుకెళతానని చెప్పి ఇంటికి వెళ్లాడు. కొద్దిరోజుల తరువాత భార్యకు విడాకుల నోటీసు పంపించాడు. ఆమె విడాకులకు అంగీకరించకపోవడంతో కోర్టులో కేసు నడుస్తోంది. అతను కాపురానికి తీసుకుపోనని చెప్పడంతో కోర్టు భరణంగా నెలకు రూ.24 వేలు ఇవ్వాలని ఆదేశించింది. దీనిని సవాల్ చేస్తూ శ్రీహరి హైకోర్టుకు వెళ్లాడు. అక్కడి నుంచి కేసు తిరిగి కడప కోర్టుకు వచ్చింది. దీనిపై మరోమారు విచారణ జరిపిన కోర్టు నెలకు రూ.18వేల చొప్పున ఇవ్వాలని ఆదేశించింది. అయినా అతను భరణం చెల్లించలేదు. దీనిపై మళ్లీ ఉమామహేశ్వరి కోర్టును ఆశ్రయించారు. ఆరేళ్లపాటు కేసు నడిచింది. చివరకు కోర్టు ఆమెకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. నెలకు రూ.18వేల చొప్పున అప్పటి వరకు పెండింగ్ ఉన్న మొత్తం రూ.10.50 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. భర్త భరణం చెల్లించకుండా నెలరోజులు జైలుకు వెళ్లాడు. అప్పటికీ ఆమె భర్త కావాలని కోర్టు చుట్టూ తిరుగుతోంది. కుమారున్ని ఐటీఐ చేస్తున్నాడు. కూతురు ధనలక్ష్మి ఇంటర్ చదువుతోంది.

ఈ క్రమంలో ఉమామహేశ్వరి (42) ఈ నెల 27న సాయంత్రం 6గంటలకు కుమారుడు ఫణికుమార్ (18), కుమార్తె ధనలక్ష్మి (17)ని వెంటబెట్టుకుని గుడికి వెళ్లి వస్తానని ఇంటి వద్ద నుంచి బయటికి వెళ్లారు. తాము రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంటున్నామని, తమ చావుకు ఎవరు ఎందుకు కారణమో వివరిస్తూ అన్న రాజేంద్రప్రసాద్‌కు రాత్రి 11.26గంటలకు ఉమామహేశ్వరి వాయిస్ మెసేజ్ పెట్టి స్విచ్ఛాఫ్ చేశారు. వారు వెంటనే వెతికినా తల్లీబిడ్డల ఆచూకీ దొరకలేదు. 28న ఉదయం చెన్నూరు పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం వల్లూరు మండల పరిధిలోని గంగాయపల్లె సమీపంలో పొలాల వద్ద రైల్వే ట్రాక్ సమీపంలో వేపచెట్టుకు ముగ్గురు ఉరివేసుకుని ఉండడాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో స్థానిక ఎస్ఐ కత్తి వెంకటరమణ తన సిబ్బందితో కలిసి సంఘటనాస్థలికి వెళ్లి వివరాలు సేకరించారు. మృతదేహాల వద్ద సూసైడ్ నోట్ లభించింది. మృతురాలు ఉమామహేశ్వరి తన చావుకు భర్త శ్రీహరి, అత్త సరస్వతి, ఆడబిడ్డ శశికళే కారణమని ఆ సూసైడ్‌నోట్‌లో రాశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించి కేసు అన్నికోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పందెంకోళ్లు సిద్ధం

- ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ
- కడప పార్లమెంటు పరిధిలో 14 మంది
- అసెంబ్లీ బరిలో 110 మంది
- పీక్స్‌కు వెళుతున్న ప్రచారం
- పార్టీ అధినేతల రాక
- నేడు జగన్.. రేపటి నుంచి షర్మిల కడపలోనే మకాం
- 2న కడపలో చంద్రబాబు ప్రజాగళం

సార్వత్రిక ఎన్నికల సమరంలో మరో కీలక ఘట్టమైన నామినేషన్ల ఉపసంహరణకు తెర పడింది. నామినేషన్లు వేసిన పలువురు సోమవారం సాయంత్రం గడువులోపు విత్‌డ్రా చేసుకున్నారు. ఇక సార్వత్రిక ఎన్నికల సమరంలో ఉండే పందెం కోళ్ల లెక్క తేలింది. కడప పార్లమెంటు నుంచి 14 మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా అసెంబ్లీకి 110 మంది పోటీ చేస్తున్నారు. టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్, కమ్యూనిస్టు ఇతర గుర్తింపు పొందిన పార్టీలు, పలువురు స్వతంత్ర అభ్యర్థులు పోటీలో నిలిచారు. అత్యధికంగా పులివెందుల అసెంబ్లీ నుంచి 27 మంది బరిలో ఉండగా.. కమలాపురం అసెంబ్లీ నుంచి 11 మంది పోటీ చేస్తున్నారు.

(కడప-ఆంధ్రజ్యోతి): కడప పార్లమెంటుకు టీడీపీ అభ్యర్థిగా భూపేష్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి, వైసీపీ నుంచి సిట్టింగ్ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పోటీలో తలపడనున్నారు. పులివెందుల అసెంబ్లీ నుంచి టీడీపీ అభ్యర్థిగా బీటెక్‌రవి, వైసీపీ నుంచి వైఎస్ జగన్, కాంగ్రెస్ నుంచి ధ్రువకుమార్‌రెడ్డి, కడప నుంచి టీడీపీ ఆర్.మాధవీరెడ్డి, వైసీపీ డిప్యూటీ సీఎం అంజద్ బాషా, కాంగ్రెస్ అఫ్జల్‌ఖాన్, మైదుకూరు నుంచి టీడీపీ పుట్టా సుధాకర్‌యాదవ్, వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే రఘరామిరెడ్డి, కాంగ్రెస్ గుండ్లకుంట శ్రీనివాసులు, ప్రొద్దుటూరు నుంచి టీడీపీ మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, కమలాపురం నుంచి టీడీపీ పుత్తా చైతన్యరెడ్డి, వైసీపీ ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, సీపీఐ గాలిచంద్ర, జమ్మలమడుగు నుంచి బీజేపీ ఆదినారాయణరెడ్డి, వైసీపీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, బద్వేలు బీజేపీ బొజ్జ రోశన్న, వైసీపీ ఎమ్మెల్యే డాక్టర్ సుధా, కాంగ్రెస్ తరపున విజయజ్యోతిలు పోటీలో నిలిచారు. ఇక బరిలో ఉన్న అభ్యర్థులు ఎవరో తేలింది. మే 13న ఎన్నికలు జరగనున్నాయి. 11న సాయంత్రం 5గంటలకు ప్రచారం పరిసమాప్తం అవుతుంది. ఇక పోలింగ్‌కు సమయం దగ్గర పడుతుండడంతో ఎన్నికల ప్రచారం పీక్స్‌కు వెళ్లనుంది. ఇప్పటికే టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రబాబునాయుడు, జగన్‌మోహన్‌రెడ్డి, షర్మిలాలు ఒకమారు జిల్లాలో ప్రచారం నిర్వహించారు. మళ్లీ ఇప్పుడు రెండో విడతలో అధినేతలు ప్రచారానికి రానుండడంతో వేసవి ఎండలకు మించి పొలిటికల్ హీటెక్కనుంది.



రేపటినుంచి షర్మిల



కడప పార్లమెంటు నుంచి పోటీ చేస్తున్న పీసీసీ చీఫ్ షర్మిల 1వ తేదీ నుంచి కడప పార్లమెంటు పరిధిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. కడపలో మకాం వేసి ప్రచారానికి విచ్చేస్తారు. ఇప్పటికే షర్మిలాకు మద్దతుగా సోదరి సునీత విస్తృతంగా ప్రచారం చేస్తోంది. ఇక షర్మిల భర్త బ్రదర్ అనిల్‌కుమార్ కూడా రంగంలోకి దిగారు.

నేడు మైదుకూరుకు జగన్

సీఎం జగన్ మూడోసారి జిల్లాలో పర్యటించనున్నారు. మంగళవారం మధ్యాహ్నం మైదుకూరులో జరిగే బహిరంగసభలో పాల్గొననున్నారు. మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఇడుపులపాయలో గత నెల 27న ప్రారంభమైంది. అదే రోజు ప్రొద్దుటూరులో నిర్వహించిన బహిరంగసభలో పాల్గొన్నారు. ఇక అసెంబ్లీకి నామినేషన్ వేసేందుకు ఈ నెల 25న పులివెందుల వచ్చిన జగన్ బహిరంగసభలో పాల్గొన్నారు. ముచ్చటగా మూడోసారి జిల్లాకు రానున్నారు. సొంత జిల్లాలో టీడీపీ, కాంగ్రెస్ నుంచి గట్టిపోటీ ఎదురవుతుండడంతో వైసీపీలో వణుకు పుడుతుందంటున్నారు. ఈ నేపథ్యంలో సొంత జిల్లాపై జగన్ దృష్టి పెట్టారంటారు.



2న చంద్రబాబు రాక

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మరోసారి కడపకు రానున్నారు. ఈనెల మొదటి వారంలో ప్రొద్దుటూరులో ప్రజాగళం సభలో పాల్గొన్నారు. 2న కడపలో జరిగే బహిరంగసభలో పాల్గొంటారు. ఇలా అధినేతలంతా కడప పైనే దృష్టి పెట్టడంతో ఎన్నికలు హీట్ హై ఓల్టేజీ కానుంది.

నియోజకవర్గం	మొత్తం నామినేషన్లు	తిరస్కరణ	ఉపసంహరణ	బరిలో ఉన్నవి
కడపపార్లమెంటు	47	---	---	14
బద్వేలు	38	---	---	14
కడప	59	---	---	13
పులివెందుల	33	3	3	27
కమలాపురం	35	24	0	11
జమ్మలమడుగు	46	---	---	15
ప్రొద్దుటూరు	45	---	---	15
మైదుకూరు	41	---	---	15





ఎన్డీఏ కూటమి అభ్యర్థులు.. భూపేశ్‌రెడ్డి (కడప ఎంపీ), ఆర్.మాధవీరెడ్డి (కడప అసెంబ్లీ), వరదరాజులరెడ్డి (ప్రొద్దుటూరు అసెంబ్లీ), పుత్తా కృష్ణచైతన్యరెడ్డి (కమలాపురం అసెంబ్లీ), పుట్టా సుధాకర్ యాదవ్ (మైదుకూరు అసెంబ్లీ), బీటెక్ రవి (పులివెందుల అసెంబ్లీ), బొజ్జా రోశన్న (బద్వేలు అసెంబ్లీ), ఆదినారాయణరెడ్డి (జమ్మలమడుగు)

సొంతూరిలో వైఎస్‌కు అవమానం

- కదిరి రింగురోడ్డులో విరిగిపడిన వైఎస్సార్ విగ్రహం
- జగన్ ప్రారంభించిన రెండేళ్లకే ఈ దుస్థితి

పులివెందుల టౌన్, ఏప్రిల్ 29: దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి సొంతూరిలో ఘోర అవమానం జరిగింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయిన వెంటనే పులివెందుల రింగురోడ్డు సర్కిళ్లలో వైఎస్సార్ విగ్రహం ఏర్పాటుకు లక్షల రూపాయలు ఖర్చు చేశారు. మళ్లీ మోడల్ టౌన్‌లో బాగంగా సర్కిల్స్ అన్నింటినీ తొలగించి అదే ప్రదేశంలో ఆరోగ్యపథం, ప్రజాపథం అంటూ వివిధ పేర్లతో ఒక్కో సర్కిల్‌కు లక్షలు రూపాయలు ఖర్చుచేసి నూతనంగా వైఎస్సార్ విగ్రహాలు ఏర్పాటు చేశారు. విగ్రహాలను అత్యంత నాణ్యతతో ఉన్నత ప్రమాణాలతో ఏర్పాటు చేశాం.. అంటూ గొప్పలు చెప్పుకుంటూ సీఎం ఆవిష్కరించారు. నిర్మించి రెండేళ్లు కూడా కాకముందే వైఎస్సార్ విగ్రహం కూలిపడిపోయింది. దీంతో సీఎం సొంత ఊరిలోనే వైఎస్సార్ ప్రతిష్ఠ అబాసుపాలైంది. ఇది వైసీపీ హయాంలో జరిగిన పనుల నాణ్యతకు నిదర్శనం అంటూ స్థానికులు పెదవి విరుస్తున్నారు. ఇదే కాదు.. అన్ని సర్కిళ్లలో చేసిన నిర్మాణ పనులు కూడా నాసిరకంగా చేపట్టారని అంటున్నారు.



పులివెందులలోని కదిరి రింగురోడ్డులో విరిగిపడిన వైఎస్సార్ విగ్రహం

ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

- అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయరామరాజు

కడప(కలెక్టరేట్) ఏప్రిల్ 29: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసిందని, అభ్యర్థులకు గుర్తులు కూడా కేటాయించామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయరామరాజు వెల్లడించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్లో అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలతో పాటు 25 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలకు 364 నామినేషన్లు దాఖలు చేశారు. కడప పార్లమెంట్ స్థానానికి 47, మిగతా 7 నియోజక వర్గాలకు 217 నామినేషన్లు దాఖలు చేశారు. కడప పార్లమెంట్‌కు నామినేషన్ల పరిశీలన, తిరస్కరణ అనంతరం 14 మంది ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. అలాగే 7 నియోజక వర్గాల్లో 110 మంది ఎన్నికల బరిలో నిలిచారు. అభ్యర్థులందరికీ ఎన్నికల గుర్తులు కేటాయించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

ఎన్నికల్లో పోటీ చేసే ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల సంఘం నియమాలు తప్పక పాటించాలన్నారు. ప్రచార అనుమతులు, ఎన్నికల ఖర్చు వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత నియోజక వర్గాల ఆర్వోలకు అందజేయాలన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమం 11వ తేదీ సాయంత్రం 5 గంటలకు ముగియనుందన్నారు. 85 ఏళ్లు దాటిన వృద్ధులు, దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ ప్రక్రియకు 878 మందిని గుర్తించామని, వీరందరికీ మే 6వ తేదీ ఓటింగ్ జరుగుతోందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును మే 5న కార్పొరేషన్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతుందని.. అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎసెన్షల్ సర్వీస్ పరిధిలో పోస్టల్ ఓటు ను 7వ తేదీ ఆయా నియోజకవర్గాల్లో పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కాగా, ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో చిన్నపిల్లలు పాల్గొంటే ఆపార్టీ అభ్యర్థులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు కునాల్ సిల్కు, జిల్లా కంట్రోల్ రూమ్ పర్యవేక్షకులు, నగర కమిషనరు ప్రవీణ్‌చంద్, డీఆర్వో గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు.

జిల్లాలో టీడీపీకి పూర్వవైభవం

- ఏడు సీట్లు గెలుస్తున్నాం
- రాజశేఖర్‌రెడ్డి చేసిన అభివృద్ధిలో జగన్ కనీసం ఐదుశాతం కూడా చేయలేదు
- చంద్రబాబు సీఎంగా కొనసాగింటే స్టీలుప్లాంటు ఉత్పత్తికూడా ప్రారంభమయ్యేది
- జగన్‌పాలనంతా కబ్జాలు, దందాలు, సెటిల్‌మెంట్లు
- జనం విసిగిపోయారు
- అందుకే కూటమికి పట్టం కడుతున్నారు
- ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి



(కడప - ఆంధ్రజ్యోతి) : "ఉమ్మడి కడప జిల్లాలో టీడీపీకి మళ్లీ పూర్వవైభవం రాబోతోంది. ఐదేళ్ల జగన్ పాలనపై జనం విసిగిపోయారు. కాసింత అభివృద్ధి లేదు. జగన్‌కు పరిపాలన చేతకాదని జనం డిసైడ్ అయ్యారు. నవరత్నాలు అంటూ ఒక చేతితో పది ఇచ్చి పన్ను రూపంలో మరో చేత్తో వంద రూపాయలు జగన్ లాక్కుంటున్నాడు. ఇది జనానికి అర్థమైంది. శాంతిభద్రతలు అదుపులో ఉండాలన్నా సంక్షేమం అభివృద్ధి కొనసాగాలన్నా చంద్రబాబుతోనే సాధ్యమని జనం భావిస్తున్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ కూటమికి జనం భారీమెజార్టీ కట్టబెట్టబోతున్నారు" అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ప్రశ్న : జిల్లాలో టీడీపీ ఎన్ని సీట్లు గెలవబోతోంది? గెలుపునకు దోహదపడే అంశాలు ఏమిటి? టీడీపీ పటిష్టంగా ఉందా?

జవాబు : మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి కడప జిల్లాలో టీడీపీకి మళ్లీ పూర్వవైభవం రానుంది. ఏడు సీట్లను గెలవబోతున్నాం. ప్రజలు కూటమి అభ్యర్థులను గెలిపించాలని డిసైడ్ అయ్యారు. జగన్ ఐదేళ్ల పాలన అంతా అస్తవ్యస్తంగా తయారైఉంది. ఒక్క చాన్స్ అని కోరడంతో జనం అవకాశమిచ్చారు. మెరుగైన పాలన చేస్తారనుకుంటే మురిగిపోయిన పాలనను అందించారు. ఏ ఒక్క వర్గం జగన్‌పాలనలో సంతోషంగా లేరు. ఉద్యోగులకు 1వతేదీ వేతనాలు ఇవ్వలేని పరిస్థితి. నవరత్నాలు అంటూ ఒక చేత్తో పది రూపాయలు ఇచ్చి మరో చేత్తో పన్నుల పేరిట వంద లాగేసుకుంటున్నారు. ఇది జనాలకు అర్థమైంది. టీడీపీ ఐదేళ్లపాలనలో ఒక్కసారి కూడా కరెంటు చార్జీలు పెంచలేదు. ఇప్పుడు జగన్ పాలనంతా కరెంటు పట్టుకుంటే కాదు బిల్లులు పట్టుకుంటే షాక్ కొడుతుంది. ఒకప్పుడు రూ.300 వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు వెయ్యి వస్తుంది. జగన్‌కు పాలన చేతకాదని జనం నిర్ణయానికి వచ్చారు. చంద్రబాబు సీఎం అయితేనే కష్టాలు తీరుతాయని భావిస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివి అయితే జగన్ పాలనలో ఆ రెండూ లేవు. రాష్ట్రమంతా అప్పులమయంగా మారి కుక్కలు చింపిన విస్తరిలా తయారైంది. దానిని గాడిలో పెట్టాలంటే మళ్లీ చంద్రబాబుతోనే సాధ్యమని జనం భావిస్తున్నారు. మేం ప్రచారానికి వెళ్లినప్పుడు మాకు స్పష్టంగా జనాల్లో మార్పు కనిపిస్తోంది. కూటమి అభ్యర్థులను గెలిపించాలని జనం నిర్ణయించుకున్నారు. ఆ స్పందన ప్రచార సమయంలో కనిపిస్తోంది.

ప్రశ్న : మీరు అధికారంలోకి వస్తే స్టీలు ప్లాంటు పూర్తి చేస్తారా?

జవాబు : చంద్రబాబునాయుడు స్టీలు ప్లాంటుకోసం జమ్మలమడుగు వద్ద శంకుస్థాపన చేశారు. చంద్రబాబే సీఎంగా కొనసాగింటే ఈపాటికి ఎప్పుడో పూర్తయ్యేది. అనంతపురంలో కియా కార్ల ఫ్యాక్టరీ తయారీకి చంద్రబాబే భూమిపూజ చేశారు. ఆయన హయాంలోనే పరిశ్రమ పూర్తయి ఉత్పత్తి కూడా మొదలైంది. కియా కార్ల తరహాలోనే చంద్రబాబు సీఎంగా కొనసాగింటే ఈపాటికి ఉక్కు ఫ్యాక్టరీ పూర్తయ్యేది. ఈసారి టీడీపీ అధికారంలోక వచ్చాక స్టీలు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని పూర్తిచేసి ఉత్పత్తి కూడా చంద్రబాబు చేతుల మీదుగానే ప్రారంభిస్తాం. జగన్ పాలనలో నిరుద్యోగ యువత దగాకు గురైంది. ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి వారికి స్టీలు ఫ్యాక్టరీ పూర్తి చేసి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు కల్పిస్తాం.

ప్రశ్న : వ్యవసాయరంగంపై మీ వైఖరి?

జవాబు : జగన్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించింది. టీడీపీ హయాంలో సాగునీటి ప్రాజెక్టుల కోసం పెట్టిన ఖర్చులో జగన్ పది శాతం కూడా ఖర్చు చేయలేదు. గండికోట ముంపువాసులకు పరిహారం ఇచ్చింది టీడీపీనే. గండికోట ప్రాజెక్టు నుంచి జగన్ నియోజకవర్గం పులివెందులకు సాగునీరందించాం. హంద్రీనీవా, గాలేరునగరి ప్రాజెక్టులను పరుగులు పెట్టించాం. పీబీసీ, మైడిపాలెంకు నీళ్లు ఇచ్చాం. అయితే ఐదేళ్ల జగన్ పాలనలో కనీసం ఒక్క ఒకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదు. డిస్ట్రిబ్యూటరీ తవ్వలేదు. 90 శాతం సబ్సిడీతో రైతులకు డ్రిప్ ఇచ్చాం. సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణకు పనిముట్లు ఇచ్చాం. కానీ జగన్ పాలనలో ఒక్క తుంట డ్రిప్ ఇవ్వలేదు. మద్దతు ధరలు లేక రైతుల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. పంటల బీమా అందడంలేదు. అందుకే రైతులకు టీడీపీకి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారు.

ప్రశ్న : సీఎం సొంత జిల్లాలో కోట్లాది రూపాయల అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్నారు కదా..

జవాబు : సొంత జిల్లావాసి కాబట్టే ఒక్క చాన్స్ అంటే పోయిన ఎన్నికల్లో అవకాశం ఇచ్చారు. అయితే ఆయన పాలన అంతా కబ్జాలు, సెటిల్‌మెంట్లు, దౌర్జన్యాలు, ఇసుక గ్రావెల్ దోపిడీకే పరిమితమైంది. రాజశేఖర్‌రెడ్డి కొడుకు అని జిల్లావాసులు ఆదరించారు. అయితే రాజశేఖర్‌రెడ్డి చేసిన అభివృద్ధిలో జగన్ కనీసం ఐదు శాతం కూడా అభివృద్ధి చేయలేదు. పేరుకే కోట్లాది రూపాయలు అభివృద్ధి. ఒక్క వర్గానికీ న్యాయం జరగలేదు. అందుకే అన్నివర్గాల్లో వ్యతిరేకత ఉంది. ముఖ్యంగా యువత అయితే ఉద్యోగాలు రాక తీవ్ర ఆవేశంతో రగిలిపోతున్నారు.

ప్రశ్న : జనస్పందన ఎలా ఉంది? కూటమి అభ్యర్థులకు ఓటు బదిలీ అవుతుందా?

జవాబు : జిల్లాలో కూటమి అభ్యర్థులకు జనం నుంచి అనూహ్య స్పందన వస్తోంది. ఎక్కడికి వెళ్లినా జనం బాగా స్వాగతం పలుకుతున్నారు. టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలు జనంలోకి బాగా వెళ్లాయి. ఈ పథకాలు వస్తే పేదరికం లేని సమాజం ఏర్పడుతుంది. సమర్థుడైన చంద్రబాబు సంపద పెంచి సూపర్‌సిక్స్ పథకాలతో పాటు ఇతర హామీలు అమలు అవుతాయని జనం నమ్మకం పెట్టుకున్నారు. ఇక టీడీపీ అభ్యర్థులున్న చోట జనసేన, బీజేపీ ఓట్లు.. బీజేపీ పోటీ ఉన్న చోట టీడీపీ, జనసేన ఓట్లు పరస్పరం బదిలీ అయ్యేలా గ్రౌండ్ లెవల్‌లో కేడరు పూర్తిస్థాయిలో ప్రచారం చేస్తోంది. ఓట్లు బదిలీ అవుతాయి.

ప్రశ్న : కడపలో గెలుస్తున్నారా..?

జవాబు : ఈసారి కడప అసెంబ్లీ నుంచి టీడీపీ అభ్యర్థి మాధవీరెడ్డి గెలవబోతున్నారు. ఇక్కడ పార్టీలు, కులాలు, మతాలు వర్గాలకతీతంగా అందరూ టీడీపీకి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారు. డిప్యూటీ సీఎం అంజద్‌బాషా అనుచరులు కడపలో చేసిన అరాచకాలు, కబ్జాలు, దౌర్జన్యాలకు జనం భయపడిపోయారు. శాంతిభద్రతలు అదుపులో ఉండాలన్నా, ప్రశాంతమైన కడప నగరం ఉండాలంటే మాధవీరెడ్డిని గెలపించుకోవాలనుకున్నారు. అందుకే ఎక్కడికి వెళ్లినా అపూర్వ స్పందన వస్తోంది. సర్వేల్లోనూ అందరూ సైకిలుకే సై అంటున్నారు. ఒక్క కడప మాత్రమే కాదు.. జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలు, కడప పార్లమెంటు స్థానం ఈ సారి టీడీపీ గెలవబోతోంది.

జగన్‌కు ఓటు వేస్తే మీ ఆస్తుల కబ్జాకు హక్కు ఇచ్చినట్లే



అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎండీహెచ్ హేక్ మహ్మద్ బాషా





పార్టీలోకి ఆహ్వానిస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి.. మాధవీరెడ్డిని సన్మానిస్తున్న 50వ డివిజన్ టీడీపీ నాయకులు

కడప (ఎర్రముక్కపల్లి), ఏప్రిల్ 29 : సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేస్తే మీ ఆస్తులకు కబ్జా హక్కు ఇచ్చినట్లే నని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్.మాధవీరెడ్డి అన్నారు. సోమవారం కడప నగరం 50వ డివిజన్ సాయిపేట మఠం స్కూలు నుండి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకానికి సంబంధించిన కరపత్రం అందించారు. అలాగే టీడీపీ అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ల్యాండ్ టైటలింగ్ యాక్టు పేరుతో వైసీపీ భూ మాఫియ రాష్ట్రంలోని పౌరుల భూ హక్కులు, వ్యక్తిగత ఆస్తులపై హక్కులు కబ్జా చేసే కుట్రకు తెరలేపిందన్నారు. రాష్ట్రంలో భూ బకాసురుల కబ్జాలు, ఆగడాలు అక్రమాలకు అదుపు లేకుండా పోయిందన్నారు. ఆ పార్టీ అధినేత ప్రభుత్వ అటవీ భూములు అనుచరులకు, బినామీలకు కంపెనీల పెట్టుబడిదారుల మాటున దోచి పెడుతున్నార్నారు. మరో వైపు ఉత్తరాంధ్రలో విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి మధ్య కోస్తాంధ్రకు పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి, దక్షిణకోస్తాంధ్ర అయోధ్యరామిరెడ్డి,రాయలసీమకు సజ్జలరామక్రిషరెడ్డి ఇలా ప్రతి నియోజకవర్గంలో గద్దల్లా ప్రభుత్వభూములు ప్రైవేటు భూములు అనే బేధభావం లేకుండ దోచుకుంటు నానరనానరు. చివరికి దేవాలయాలు, చర్చిలు, వక్ఫ్ అటవీ భూములు, వాగులు, వంకలు కూడా కబ్జా చేసి లే అవుట్లు వేసి అమ్మేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో నాలుగు లక్షల ఎకరాలకు పైగా ఉన్న దేవాలయ భూము ల్లో 40 వేల ఎకరాలకు పైగా భూమి కనబడడంలేదని స్వ యానా రాష్ట్ర మంత్రి అన్న విషయం గుర్తు చేశారు. వాటిపై ఇంత వరకు ఎటువంటి చరయలు లేకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ పెద్దల బినామీ కంపెనీలకు, లేనిపరిశ్రమలకు లక్షలాది ఎకరాలు దోచిపెట్టడానికి ప్రభుత్వం జీవో ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో 14లక్షల ఎకరాల డికెటి భూములను వైసీపీ నాయకులు పేదలనుండి కారు చౌకగా కొట్టేశారని డీకేటి భూముల అమ్మకాలు కొనుగలుపైన రాష్ట్ర ప్రభుత్వంఆంక్షలు ఎత్తివేసే నిర్ణయం తీసుకోబోతుందని అన్నారు. వైసీపీ నాయకలు రాష్ట్రవ్యాప్తగా ఆ భూములను అతి తకుక్క దరకు ముందుగానే కొనేశారని ఈ అంశంపైన విచాఱణ జరిపి దోషులను కఠనంగా శిక్షిస్తామన్నారు. జగనన్నకాలనీల కోసం 56102 కోట్ల రూపాయలతో 71811 ఎకరా భూమి కొనుగోలులో వైసీపీ నాయకుల బినామీల కోసం 30వేల కోట్లు దోచేశారన్నారు. విండ్, సోలార్ ప్రాజెక్టుల పేరుతో అనుభవం లేని పెట్టుబడి సామర్థ్యం లేని షిరిడీ సాయి ఎండోసోల్ సోలార్ ప్రైవేటు లిమిటెడ్, యాక్సెస్ఎనీజ వెంచర్స్,ఇండియా ప్రైవేటు లిమిటెడ్‌కు 2.50లక్షల ప్రభ్నువం అటవీ, ప్రైవేటు భూములను కారు చౌకగా దో,చిపెటేట్టవిధంగారాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపైన సీబీఐ విచారణ జరిపి నిగ్గుతేల్చి సహజ వనరులను కాపాడుతామన్నార్నారు. రాయలసీమలో వైసీపీ నాఖయకులు విచ్చలవిడగాప్రభుత్వ భూములు కబ్జా చేస్తుఆన్నరన్రాఉ. మరో వైపు 1650 కోట్ల విలువైన 2650- ఎకరాల భూములను కారు చౌకగా దొడ్డిదారిన సొంత వారికి కట్టబెట్టి విధంగా సీఎం తీరు ఉందనానరు. స్వయానా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి లేపాక్షిహబ్ భూములకేసులో ఏ1 ముద్దాయిగా ఉన్నారని అన్నారు. ఇప్పుడు ఆభూములనే అస్మదీయులకు కట్టబెట్టే పనిలో మునిగి తేలుతున్నారన్నారు.అత్యంత విలువైన వేలాది ఎకరాల దసపల్లభూములు , సింహాచలం దేవాలయభూఘులు దోపిడీచ చేశారని ఆరోపించారు. ఏజన్సీ ప్రాంతాల్లో గనుల దోపిడీ కోసం అటవీ భూములను కొల్లగొట్టారని చెప్పారు. ఉమ్మడి విజయనగరం,శ్రీకారం జిల్లాల్లో భూ బకాసురుల ఆగడాలకుస్థానిక ప్రజలు ప్రధానంగా గిరిజనుల ఆకాంక్షలకు వతిఇరేకంగ భూ ఆక్రమణలు జరుగుతూ వేలలాది ఎకరాల భూములు దోపిడీదారుల పరం అయిందన్నారు. ఉత్తరాంధ్రలో గ్రీన్ ట్రిబ్యులన్ కోర్టులు ఆక్షేపణలు చెప్పినా రుషికొండను బోడి గుఱడు చేశారని, విశాఖపట్టణం నుంచి శ్రీకాకులంఁ వరకు సముద్రతీర ప్రాంత భూమలను దోచుకున్నట్లుచెప్పారు. విశాఖపట్టనంలో నేరుగా ప్రైవేటు వ్యక్తుల ఇళ్లకు వెళ్లి వారిని రౌఐడీలతో బెదిరించడం వంటి అకృత్యాలు, వీడియోలు చూశామనారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్బారెడ్డి, యువరాజ్, నవీఞ్, రాజ్, పవన్, జనసేన నాయకులు తుంగా రమణయ్య, రవితో పాటు పలువురు ముఖ్య నాయకులు పాలొన్నారు.

3వ డివిజనులో టీడీపీలో భారీ చేరికలు

కడప నగరం 3వ డివిజన్‌లో భారీ ఎత్తున స్థానికులు టీడీపీలో చేరారు. వారికి టీడీపీజిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి టీడీపీ కం డువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో ఎస్.వాసు, ఎస్.రియాజ్, కరీముల్లా, వెంకట్, ఆఫ్రిది, షేక్షా, సాదిక్, అంకయ్య, ఎం.వాసు టీడీపీలో చేరారు. ఈ సంరద్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. ప్రజలందరూ వైసీపీ అక్రమాలు, అరాచకాల గుర్తించారని, రాబోవు ఎన్నికలోల్ల తగిన గుణాపటం చెబుతారన్నారు. బిట్ట శ్రీధర్, బిట్టమిధున్ క్రిసెంట్ జిలానీ పాల్గొన్నారు.

50వ డివిజన్ ఎస్సీ కాలనీలో చేరికలు

కడప నగరం 50 డివిజన్ ఎస్సీ కాలనీలో మోహన్ ఆధ్వర్యంలో టీడీపీలో పలువురు చేరారు. వారికి మాధవీరెడ్డి టీడీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమంలో రామగంగిరెడ్డి, రామ సుబ్బారెడ్డి, బోనం వెంకట్రామిరెడ్డి, రామ్మోహన్, కిశోర్, కిరణ్ కుటుంబాలు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటన స్థలాన్ని పరిశీలించిన శ్రీనివాసరెడ్డి



చంద్రబాబు పర్యటన స్థలాన్ని పరిశీలిస్తున్న శ్రీనివాసరెడ్డి

కడప నగరంలో మే 2న టీడీపీఅధినేత చంద్రబాబునాయుడు పర్యటంచనున్నా రు. ఈ నేపధ్యంలో కడప గోకుల్‌లాడ్జి సమీపంలో జరగనున్న సమావేశానికి సంబంధించి ఏర్పాట్లను టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవరధనరెడ్డి, టీడీపీ నాయకులుమన్మోహన్‌రెడ్డి సోమవారం సాయంత్రం పరిశీలించారు. చేయబోయే ఏర్పాట్లను కార్యకర్తలు, నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొజ్జ తిరుమలేశ్‌తో పాటు పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థి మాధవీరెడ్డిని గెలిపించండి



ఇంటింటి ప్రచారంలో మాధవీరెడ్డి

టీడీపీ అభ్యర్థి ఆర్.మాధవీరెడ్డిని గెలిపించాలని టీడీపీ సీనియర్‌నేత వీఎస్ అమీర్‌బాబు ప్రచారం చేశారు. కడప నగరం 28 వడివిజనులో నగర అధ్యక్షులు శివకొండారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో పూర్తిగా అక్రమాలు జరుగుతున్నాయని వాటిని నివారించాలంటే టీడీపీ అధికారంలోకి రావాలసిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రతి ఇంటికీ ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, అమ్మఒడి ప్రతి ఇంట్లోఎంత మంది పిల్లలుఉంటే అంత మందికి సంవత్సరానికి 15వేల చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు.టీడీపీ నాయకలు మేకల వెంకటేశ్‌యాదవ్, నాసర్‌అలీ, ఇమ్రాన్, ప్రేమ్‌కుమార్, ఇలియాస్, నరేంద్ర, నూర్‌బాషా పాల్గొన్నారు.-

---

'జగన్‌రెడ్డికి ఓటు వేస్తే మీ ఆస్తులు తాకట్టుపెట్టుకున్నట్లే'



మాట్లాడుతున్న రెడ్డయ్య

కడప(మారుతీనగర్), ఏప్రిల్ 29: రానున్న ఎన్నికల్లో మరో మారు జగన్‌రెడ్డికి (వైసీపీ) ఓటు వేస్తే మీ స్వంత ఆస్తులు మీరే తాకట్టు పెట్టుకున్నట్లే అని తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ విభాగం నాయకుడు రెడ్డయ్య యాదవ్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్ పేర్కొన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో 303ను అడ్డుపెట్టుకొని జగన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలను వంచన చేయనుందన్నారు.ఆ జీవో నెంబర్ 303ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఎలాంటి భయమూ లేకుండా స్వేచ్ఛగా ఓటేయండి

● చిన్నచౌకు సీఐ నరసింహారెడ్డి

కడప (క్రైం), ఏప్రిల్ 29 : ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని చిన్నచౌకు సీఐ నరసింహారెడ్డి అన్నారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి సోమవారం సాయంత్రం కడప చిన్నచైకు పోలీసుష్టేషన్‌పరిధిలోని ప్రకశ్‌నగర్, ఓంజశాంతిగన్, పక్కీరు పల్లె, ఎన్జీవో కాలనీల్లో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ఇబ్బందుల లేకుండా స్వేచ్ఛగా ఓటు వేసేందుకు కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహిచామని ప్రజలకు భరోసా కల్పించేందుకే ఈ కవాతు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎటువంటి అల్లర్లు జఱగఁండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జఱగే విధంగా శాంతిభద్రతలు పరిరక్షిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రవికుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజా రవివర్మ లాంటి గొప్ప వ్యక్తులు కావాలి

● వైస్‌చాన్సలర్ ప్రొఫెసరు చింతా సుధాకర్



బ్రోచరును ఆవిష్కరిస్తున్న వైస్‌చాన్సలర్, ప్రిన్సిపాల్ తదితరులు

కడప (ఎడ్యుకేషన్), ఏప్రిల్ 29 : వినూత్న ఆలోచనలతో ఎప్పటికప్పుడు ప్రతిభకు సానపెడుతూ ప్రపంచ పోటీలో ముందువరుసలో నిలిచేలా తయారు కావాలని వైవీయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసరు చింతా సుధాకర్ తెలిపారు. సోమవారం వైవీయూలో ఆర్ట్స్ డిపార్ట్‌మెంటు ఆధ్వర్యంలో ప్రఖ్యాత చిత్రకారుడు రవివర్మ జయంతి సందర్భంగా కళాదర్శన్ డిసేనియం వార్షిక ఆర్ట్ ఎగ్జిబిషన్ ఆర్టరేటఫ్ 24ను వైస్‌చాన్సలర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రవివర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు గీసిన చిత్రాలు ఆలోచింపజేసేవిగా ఉంటాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి రవివర్మ అంతటి వారు కావాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ ఎస్.రఘునాథరెడ్డి మాట్లాడుతూ రవి వర్మ చిత్రాలు సజీవంగా కనిపిస్తాయని, మీ చిత్రాలు కూడా అలా ఉండాల్నారు. లలిత కళల శాఖ విభాగాధిపతి డాక్టర్ కె.మృత్యుంజయరావు మాట్లాడుతూ రాజా రవివర్మ జీవిత విశేషాలు లలతి కళల శాఖ సాధించిన విజయాలన్నారు.

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సీఎం కావాల్సిందే

● మళ్లీ జగన్ వస్తే మీ ఆస్తులు అమ్ముకుంటారు ● లబోదిబోమంటూ రోడ్డున పడతారు ● కడప ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి



ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని శంకరాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి



బి.కోడూరులో మాట్లాడుతున్న భూపేష్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యే అభ్యర్థి రోశన్న, రితేష్‌కుమార్

కడప, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): మన రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరిలా తయారైందని, ఒకప్పుడు పొరుగు రాష్ట్రాల్లో ఏపీ అంటే నెంబర్ వన్ అని, ఈరోజు మనం జీరో అయ్యామని కడప పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి అన్నారు. జగన్ పాలనలో ఏపీ అంటే దౌర్జన్యాలు, భూకబ్జాలు, అక్రమ కేసులు, మర్డర్లు, ప్రశ్నించే వారిని ఇబ్బందిపెట్టడం అన్నారు.అందరికి మంచిరోజులు రావాలంటే చంద్రబాబు సీఎం కావాలన్నారు. భూపేష్‌రెడ్డి సోమవారం ప్రొద్దుటూరు, బద్వేల్ నియోజకవర్గాల్లో ప్రచారాల్లో పాల్గొన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని శంకరాపురం గ్రామపంచాయతీలో టీడీపీ అభ్యర్థి వరదరాజులరెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇక బద్వేల్ నియోజకవర్గంలోని బి.కోడూరులో బీజేపీ అభ్యర్థి బొజ్జ రోశన్న, టీడీపీ యువనేత రితేష్‌కుమార్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. జిల్లాలో బూపేష్‌రెడ్డి పర్యటనకు అపూర్వ స్పందన లభించింది. కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లావాసి జగన్ సీఎంగా ఉన్నప్పటికి కడప జిల్లా అభివృద్ధి శూన్యమేనన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే ఉక్కు ఫ్యాక్టరీ పూర్తయ్యేదన్నారు. తాను ఎంపీగా గెలిస్తే కడప రూపురేఖలు మారుస్తానన్నారు. ప్రొద్దుటూరును శాంతియుత పట్టణంగా మారుస్తా. కడపలో పరిశ్రమలు నెలకొల్పే అవకాశాల ఉన్నాయి.

ఖనిజం, విండ్‌పవర్, సోలార్ పవర్ ప్రాజెక్టులకు అనువైన గడ్డ. కొప్పర్తి పారిశ్రామిక వాడకు పరిశ్రమలు తీసుకొచ్చే ఏర్పాటుచేస్తాను.



స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



ఓటు హక్కుపై నల్లపురెడ్డిపల్లెలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్పీ సిద్దార్థ్ కౌశల్

పులివెందుల టౌన్, ఏప్రిల్ 29: ప్రజలంతా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ అన్నారు. రానున్న సార్వత్రిక పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకుని పులివెందుల మం డల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె గ్రామాన్ని ఆయన పరిశీలించి ప్రజలకు ఓటు హక్కుపై భరోసా కల్పించారు. ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో నిర్భయంగా వాడుకోవచ్చు అన్నారు. ప్రజలకు అండగా పోలీస్‌శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. మే 13న జరుగుతున్న ఎన్నికల్లో ఎటువంటటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్‌శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. సార్వత్రిక ఎన్నికలను సామరస్య, శాంతియుత వావరణంలో నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికల వేళ ఘర్షణలు, అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల్లో గోప్యత ఉంటుంది కాబట్టి ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో పలు శాఖల అధికారులతో పాటు ప్రత్యేక పోలీసు బలగాలు వస్తాయన్నారు. ఓటర్లు ఎటువంటి భయానికి లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎవరైన భయభ్రాంతులకు గురిచేస్తే ఫోన్ ద్వారా పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం పులివెందుల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అసెంబ్లీ నియోజకవర్గ పోలీస్ అధికారులకు సార్వత్రిక ఎన్నికలకు పోలీసు అధికారులు, సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని ఎలాంటి ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో కార్యచరణ ప్రణాళికపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. అదేవిధంగా గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వినోద్‌కుమార్, సీఐ బాలమద్దిలేటి, ఎస్ఐ అరుణ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

బీటెక్, ఎంసీఏ పరీక్ష ఫలితాలు విడుదల

కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 29: ప్రొద్దుటూరు వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల బీటెక్, ఎంసీఏ పరీక్ష ఫలితాలను వైస్‌చాన్సలర్ ప్రొఫెసరు చింతా సుధాకర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ ఈశ్వర్‌రెడ్డి విడుదల చేశారు. సోమవారం వైవీయూలో వైస్‌చాన్సలర్ చాంబరులో ఫలితాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన సివిల్ ఇంజనీరింగ్, కంప్యూటరు సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేష్ ఇంజనీరు, మెకానికల్ ఇంజనీరింగ్, బీటెక్ ఫస్టియర్ ఫస్ట్ సెమిస్టరు పరీక్షల్లో 46.34 శాతం మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. అలాగే సెకండియర్ మొదటి సెమిస్టరులో 53.49 శాతం మది ఉత్తీర్ణత సాధించారన్నారు.

సెకండియర్ ఫస్ట్ సెమిస్టరు చాయిస్ బేస్ట్ ఇసిస్టం విధానంలోని సివిల్, కంప్యూటరు సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేష్, మెకానికల్, మెటలర్జీ, మెటీరయల్ సైన్స్ టెక్నాలజీలో 60.74 శాతం మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. పీజీకి సంబంధించి ఎంసీఏ మూడో సెమిస్టరు ఫలితాల్లో 72.51 శాతం మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసరు గంగిరెడ్డి, పరీక్షల నియంత్రణ సహాయ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'మాదిగ అభ్యర్థుల గెలుపే మా ఏకైక లక్ష్యం'

కడప (మారుతీనగర్), ఏప్రిల్ 29: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మాదిగ అభ్యర్థుల గెలుపే మా ఏకైక లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఏపీ ఎమ్మార్పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ అన్నారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ రిజర్వేషన్ నియోజకవర్గంగా 29 అసెంబ్లీ, 4 పార్లమెంట్ స్థానాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం జరుగనున్న ఎన్నికల్లో అధికార వైసీపీ మాదిగలకు 10 అసెంబ్లీ స్థానాలతో పాటు 1 పార్లమెంట్ సీటు కేటాయించిందన్నారు. అలాగే ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ సైతం మరో అడుగు ముందుకేసి 15 అసెంబ్లీ స్థానాలతో పాటు 1 ఎంపీ స్థానాన్ని కేటాయించడం అభినందనీయమన్నారు.

అంకాళమ్మగూడూరులో బండలాగుడు పోటీలు

సింహాద్రిపురం, ఏప్రిల్ 29: కడప జిల్లా, సింహాద్రిపురం మండలంలోని అంకాళమ్మగూడూరు గ్రామంలో అంకాళమ్మ దేవత తిరుణాల సందర్భంగా మే నెల 2వ తీదీన సీనియర్ విభాగం ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బాబురెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.లక్షా ఇరవై వేలు, లక్ష రూపాయలు, 80 వేలు రూపాయలతో పాటు మరో ఆరు కాండ్ల ఎడ్లకు నగదు బహుమతులు వుంటాయన్నారు. పోటీల్లో పాల్గొనే వారు మరిన్ని వివరాలకు 8919189323, 6309833011 సెల్ నెంబరకు సంప్రదించాలని కమిటీ సభ్యులు తెలిపారు.

హుండీ ఆదాయం రూ.2.81 లక్షలు

సీకేదిన్నె, ఏప్రిల్ 29: చింతకొమ్మదిన్నె గంగమ్మగుడి హుండీ ఆదాయం రూ.2,81,247 వచ్చినట్లు ఆలయ ఈవో సురేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆలయం హుండీ నెల రోజుల హుండీ ఆదాయాన్ని లెక్కించగా పై మొత్తం వచ్చినట్లు ఈవో తెలిపారు. భక్తుల సమక్షంలో ఆలయంలోని హుండీలను తెరచి లెక్కించగా హుండీ ఆదాయం రూ.2,81,247 వచ్చిందని, ఈ మొ త్తాన్ని దేవస్థానం పేరుతో బ్యాంకులో జమచేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ ఇన్‌స్పెక్టర్ జనార్ధన్, చైర్మన్ క్రిష్టారెడ్డి, భక్తులు పుల్లయ్య, వెంకటరమణ, మురళీకృష్ణ, ధర్మ, రామచంద్ర పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ పథకాలతో సంక్షేమం

పులివెందుల టౌన్, ఏప్రిల్ 29: సూపర్‌సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని పులివెందుల నియోజకవర్గ అభ్యర్థి బీటెక్ రవి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సో మవారం పట్టణంలోని గుంతబజార్, ఇస్లాంపురం, నల్లపురెడ్డిపల్లె గ్రా మాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

వేంపల్లెలో టీడీపీలో చేరికలు

వేంపల్లె పట్టణంలోని గొరీనగర్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రనాథ్‌రెడ్డి సమక్షంలో పలువురు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు.

4న ఉచిత వడుగుల శిబిరం

కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 29: నకాశ్ మదరసా ఏ మహ్మదియాలో బాగ్దాదియా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మే 4న ఉచిత వడుగుల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అహ్మద్ మహ్మద్ సాహెబ్ తెలిపారు. గత 11 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈసారి కూడా ఏర్పాట్లు చేశామన్నారు. తమ పిల్లలకు వడుగులు చేయించాలనుకునే వారు మే 3వతేదీ కల్లా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పిల్లలకు వడుగులు చేయడంతోపాటు సరుకులు మందులు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 9440972157 కు సంప్రదించాలన్నారు.

రేపటి నుంచి క్రికెట్ సమ్మర్ క్యాంపు

కడప (స్పోర్ట్స్), ఏప్రిల్ 29: జిల్లాలోని కడప- నందలూరు- ప్రొద్దుటూరు- బ్రహ్మంగారి మఠం ప్రాంతాల సబ్ సెంటర్లలో విద్యార్థులకు మే 1వ తేదీ నుంచి క్రికెట్ సమ్మర్ క్యాంపు ప్రారంభం కానున్నట్లు సీఏవైడీ కార్యదర్శి అవ్వారు రెడ్డి ప్రసాద్ తెలిపారు. ప్రతి రోజు ఉదయం 6-30 నుంచి 8-30 వరకు తిరిగి సాయంత్రం 4-30 నుంచి 6-30 వరకు తరగతులు ఉంటాయన్నారు. ఔత్సాహిక విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

ప్రజల సంక్షేమమే టీడీపీ ధ్యేయం




కమలాపురంలో మాట్లాడుతున్న పుత్తా నరసింహారెడ్డి, క్రిష్ణచైతన్యరెడ్డి, పెండ్లిమర్రిలో ప్రజలకు పథకాలను వివరిస్తున్న పుత్తా నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు

● టీడీపీలో వంద కుటుంబాల చేరిక

సీకేదిన్నె, ఏప్రిల్ 29: ప్రజల సంక్షేమమే టీడీపీ ధ్యేయమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి తెలిపారు. చింతకొమ్మదిన్నె మండలం కాంపల్లెలో సోమవారం వైసీపీకి భారీ షాక్ తగిలింది. పెద్దకాంపల్లె, బిడికి, లక్ష్మీనారాయణపురం, వేపమానుసత్రం తదితర గ్రామాల్లో వైసీపీ నుంచి 100 కుటుంబాలు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గంధం మోహన్‌బాబు ఆధ్వర్యంలో పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి తిరిగి సూపర్-6 పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు సీఎం కావాలని ప్రజలను కోరుకుంటున్నారని వచ్చే ఎన్నికల్లో వైసీపీ రాక్షస పాలనకు చరమగీతం పాడి చంద్రబాబు ఆధ్వర్యంలో టీడీపీని భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారన్నారు. మద్యపానాన్ని నిషేధిస్తానని చెప్పిన జగన్ ముఖ్యమంత్రి అయ్యాక మద్యపాన నిషేధాన్ని మరచిపోయి సొంత బ్రాండ్లు తయారు చేసి ప్రజలకు తాపి ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తున్నాడన్నారు. ఇటువంటి మద్యాన్ని అధిక ధరలకు అమ్మి పేద ప్రజల ఆరోగ్యాన్ని, వారి ధనాన్ని లూటీ చేస్తున్నాడన్నారు. ఇటువంటి ముఖ్యమంత్రికి రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత లేదన్నారు. పేదలు ఇండ్లు కట్టుకునేందుకు ఉపయోగించే ఇసుకను సైతం భారీగా పెంచి పేదల వద్ద నుండి అధిక డబ్బులు వసూలు చేసి పేదల సొంతింటి కళను భారం చేస్తున్నాడన్నారు. అదే విధంగా రైతులకు, బీసీలకు అనేక విధాలుగా నష్టపరుస్తున్నాడన్నారు. బీసీ, ఎస్సీ కార్పొరేషన్లను విశ్చిన్నం చేశాడన్నారు. సలహాదారులను నియమించి వారి సలహాలను సైతం తీసుకున్న పాపాన పోలేదని, ప్రభుత్వంలో సలహాదారుల సంఘం విపరీతంగా పెరిగిపోయిందని, ప్రజలు వైసీపీ పాలనపై విసిగిపోయారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీడీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా ప్రజలు తమ తప్పు తెలుసుకుని టీడీపీవైపు రావడం ఎంతో సుభపరిణామం అన్నారు. కార్యక్రమంలో జబివుల్లా, దర్బార్, సుబ్బనరసింహులు, వెంకటసుబ్బయ్య, శివానంద, రెడ్డిబాష, భాస్కర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీని భారీ మెజార్టీతో గెలిపించండి

టీడీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని పుత్తా నరసింహారెడ్డి అల్లుడు యశ్వంత్‌రెడ్డి, యువనాయకులు పుత్తా సాయినరసింహారెడ్డిలు కార్పోరేషన్ పరిధిలోని పోలుగారిపల్లె, అగ్రహారం, బీఎస్ తాండా, తదితర గ్రామాల్లో సోమవారం బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి ఇంటింటికి తిరిగి టీడీపీ పథకాలను వివరించారు. సూపర్-6 పథకాల ద్వారా ప్రజలకు జరిగే మేలు గురించి వివరించడం జరిగింది. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, అన్నదాతకు పెట్టుబడి నిధి రూ.20 వేలు, పేదలకు ప్రతి ఒక్కరికి అమ్మవొడి తదితర పథకాలు గురించి వివరించారు. ఆడబిడ్డలకు పెళ్లి కానుక, రంజాన్‌తోఫా, సంక్రాంతి కానుక, తదితర పథకాలు చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ప్రజలకు అందుతాయన్నారు. ప్రజలు టీడీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ క్రిష్ణకిశోర్‌రెడ్డి, ఏటూరు రామచంద్రారెడ్డి, సుబ్బిరెడ్డి, మునీంద్ర, శంకర్, లక్ష్మీయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

పెండ్లిమర్రి, ఏప్రిల్ 29: ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని తెలిపారు. సోమవారం మండలంలోని గంగనపల్లె పంచాయతీ పరిధిలోని పెనలవాండ్లపల్లె, గంగనపల్లె, యార్లపాడు, మల్లాయపల్లె, ఎస్సీ కాలనీలలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తానరసింహారెడ్డి భార్య సరళమ్మ, కోడలు శ్రీచైతన్య, చెల్లెలు యశోదమ్మ, శ్రీదివ్య ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగిరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, టీడీపీ నాయకులు సింగపూర్ రాజారెడ్డి, పొలతల దేవస్థానం మాజీ చైర్మన్ శంకర్‌రెడ్డి, నాగమల్లారెడ్డి, మల్లయ్య, రెడ్డయ్య, అన్నమయ్య, శ్రీనాథ్‌రెడ్డి, అరవేటి చంద్రారెడ్డి, ఎస్సీ సెల్ రామాంజనేయులు, చీమలపెంట సర్పంచు ప్రతాప్‌రెడ్డి, నాగభూషణం, సారథి, నారాయణరెడ్డి, రఘు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవినీతిని తరిమివేద్దాం అభివృద్ధిని గెలిపిద్దాం

కమలాపురం రూరల్, ఏప్రిల్ 29: అవినీతిని తరిమివేద్దాం, అభివృద్ధికి టీడీపీకి ఓటు వేద్దామని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని జంగంపల్లె గ్రామంలో నగర పంచాయతీ పరిధిలో 20వ వార్డులోని తెలుగువీధి, పొట్టిశ్రీరాములవీధి, గిడ్డంగివీధి తదితర ప్రాంతాల్లో బాబుష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు క్రిష్ణచైతన్యరెడ్డితో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు.




సీకేదిన్నె మండలం కాంపల్లెలో పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన ప్రజలు, ఓటర్లను అభ్యర్థిస్తున్న డాక్టర్ యశ్వంత్‌రెడ్డి.

కాంగ్రెస్‌కు ఓటు వేసి న్యాయం చేయండి

● డాక్టర్ వైఎస్ సునీత

పులివెందుల, ఏప్రిల్ 29: దివంగత నేత వైఎస్ వివేకానందరెడ్డికి జరిగిన అన్యాయం మీకందరికి తెలుసు, ఐదేళ్లుగా న్యాయం జరగలేదు, న్యాయం జరిగే అవకాశం ఇప్పుడొచ్చింది న్యాయం చేయండి అంటూ డాక్టర్ సునీత ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం పులివెందుల పట్టణంలో ముత్యాలవారివీధి, జండామానువీధి, ఇస్లాంపురం తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచార రథం నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారం నిర్వహించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల కడప ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైఎస్ షర్మిల గెలిస్తే న్యాయం గెలుస్తుందని అభ్యర్థించారు. అలాగే పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థి ధ్రువకుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివప్రకాష్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పులివెందులలో ప్రజలకు అభివాదం చేస్తున్న డాక్టర్ వైఎస్ సునీత

సెప్టిక్ ట్యాంకర్ ఢీకొని ఒకరు మృతి - మరొకరికి తీవ్రగాయాలు



చెన్నూరు, ఏప్రిల్ 29: మండలంలోని రాజంపేట బైపాస్ రోడ్డు పాలెంపల్లె క్రాస్‌రోడ్డు వద్ద సోమవారం సాయంత్రం సెప్టిక్ ట్యాంకర్ ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు.. రామనపల్లెకు చెందిన పోలిశెట్టి సుబ్బరాయుడు(73), దీపం సుబ్బన్న ద్విచక్ర వాహనంపై కడప నగరానికి బయలుదేరారు. పాలెంపల్లె క్రాస్‌రోడ్డు వద్ద రోడ్డు దాటుతుండగా కడప నగరం నుంచి ఆలంఖాన్‌పల్లె ఇర్కాన్ సర్కిల్ వైపు వేగంగా వస్తున్న సెప్టిక్ ట్యాంకర్ వీరిని ఢీకొంది. దీంతో సుబ్బరాయుడు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, సుబ్బన్న తీవ్ర గాయాల పాలయ్యాడు. సుబ్బన్నను చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మృతిచెందిన పోలిశెట్టి సుబ్బరాయుడు

చికిత్స పొందుతూ ఉపాధి హామీ కూలి మృతి

పులివెందుల, ఏప్రిల్ 29: తొండూరు మండలంలోని గోటూరు గ్రామానికి చెందిన లింగాల రత్నారెడ్డి అనే ఉపాధి హామీ కూలి మృతిచెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 13వ తేదీన గోటూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులకు వెళ్లిన రత్నారెడ్డి ఎండవేడిమికి కళ్లుతిరిగి పడిపోయాడు. స్పృహ కోల్పోయిన రత్నారెడ్డిని హుటాహుటిన మెరుగైన వైద్యం కోసం కడపలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు.

అక్కడ బ్రెయిన్‌లో బ్లడ్‌క్లాట్ అయిందని ఆపరేషన్ చేశారు. అనంతరం ఇంటికి తీసుకొచ్చారు. సోమవారం మధ్యాహ్నం 12.30కు మృతిచెందినట్లు బంధువులు తెలిపారు.

దాహం తీరేనా...

- యూసీఐ గ్రామాల్లో కలుషితమవుతున్న తాగునీరు
- పూర్తి కాని ఎత్తిపోతల పథకం పనులు
- మూడేళ్లకు 30 శాతమే పూర్తి
- పునాది దశలోనే పంప్‌హౌస్
- స్వచ్ఛమైన నీటికోసం అల్లాడుతున్న ప్రజలు



వేములలోని యురేనియం కర్మాగారం



కడప, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): పులివెందుల... సాక్షాత్తు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గం. ఇక్కడికి సమీపంలోని యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (యూసీఐఎల్) పరివాహక గ్రామాలైన ఏడు గ్రామాలలో కలుషిత నీరు తాగలేక ప్రజలు అల్లాడిపోతున్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ గ్రామాల ప్రజలకు స్వచ్ఛమైన అందించాలనే ఉద్దేశ్యంతో సీబీఆర్ వద్ద మూడేళ్ల క్రితం ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించారు. అయితే ఇప్పటి వరకు 30 శాతం కూడా పూర్తికాలేదు. దీంతో యూసీఐ గ్రామాల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది.

యూసీఐఎల్ గ్రామాలలో టెయిలింగ్ పాండ్ వల్ల భూగర్భజలాలు పూర్తిగా కలుషితమై బోరుబావులలో వర్థాలు కలుస్తున్నాయి. ఈ కారణంగా పంట పొలాలు దెబ్బతింటున్నాయి.. ఈ నీరు తాగుతుంటే మనుషులతో పాటు పశువులకు పలు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పులివెందులకు సమీపంలోని యూసీఐ గ్రామాలకు స్వచ్ఛమైన తాగు, సాగునీరు అందించడమే లక్ష్యంగా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజయర్వాయర్ నుంచి ప్రత్యేక ఎత్తిపోతల పథకాన్ని చేపట్టింది. 2021 జూన్ నెలలో దాదాపు రూ.1113 కోట్లతో పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా దాదాపు 48 కిలో మీటర్ల పైప్‌లైన్ ఏర్పాటు చేయాల్సి ఉంది. అలాగే గిడ్డంగివారిపల్లె వద్ద దాదాపు టీఎంసీ నీటిని నిల్వ చేసే రిజర్వాయర్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇక లింగాల మండలంలో దాదాపు 15 గ్రామాలకు నీటిని మళ్లించే ఎత్తిపోతల పథకాలు కూడా ఉన్నాయి. మూడేళ్లలో ఈ పనులు పూర్తి చేయాల్సి వుంది. కానీ కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి మూడేళ్ల గడుస్తున్నా 30శాతం పనులు కూడా పూర్తి చేయలేదు. 48 కిలో మీటర్ల మేర పైప్‌లైన్లు నిర్మించాల్సి ఉంటే.. కేవలం 10 కిలోమీటర్లు మాత్రమే పనులు పూర్తి చేశారు.

గిడ్డంగివారిపల్లె వద్ద రిజర్వాయర్ పనులు దాదాపు పూర్తి కావచ్చినా.. సీబీఆర్ వద్ద నిర్మించాల్సిన పంప్‌హౌస్ విషయానికొస్తే పునాది దశలో ఉంది. ఇక ల్యాండ్ అక్విజిషన్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. మరో రెండు నెలల్లో ప్రభుత్వం విధించిన గడువు పూర్తి కావస్తోంది. ఇప్పటి వరకు రూ.1113 కోట్ల పనులకు గాను రూ.270 కోట్లు ఖర్చు చేసినట్లు ఓ అధికారి పేర్కొన్నారు. ఈ పనులు పూర్తికావడానికి ఇంకా ఎన్నిరోజులు సమయం పడుతుందని ఆంధ్రజ్యోతి ప్రశ్నిస్తే... ల్యాండ్ అక్విజిషన్ పనులు పూర్తయితే తప్ప ఎప్పటికి పూర్తవుతాయో చెప్పలేని పరిస్థితి ఉందని తెలిపారు. పైప్‌లైన్ ఏర్పాటు చేసేందుకు ఫారెస్టు క్లియరెన్స్ కూడా రావాల్సి ఉంది. ఫారెస్టు క్లియరెన్స్ వస్తే తప్ప పంప్‌హౌస్ నిర్మాణం పూర్తై పైప్‌లైన్ ఏర్పాటు చేసే పరిస్థితులు లేవని తెలిపారు.

టీడీపీ ప్రచార రథం అద్దాలు ధ్వంసం

● పరస్పర ఫిర్యాదులు ● కేసు నమోదు

కడప(క్రైం), ఏప్రిల్ 29: కడప నగరం రామాంజనేయపురంలోని శ్రీరామ్‌నగర్‌కు చెందిన ఓ ఇంటి వద్ద టీడీపీకి చెందిన ప్రచార రథంలోని పాటల విషయమై స్థానిక ఇంటి యజమాని, ప్రచార రథం డ్రైవరుకు మధ్య చిన్నపాటి వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో స్థానికుడు చంద్రహాస్ రాయి తీసుకుని ప్రచార రథం వాహనం అద్దంపై విసరడంతో అద్దం పగిలింది. ఈ విషయమై ఇరువర్గాలు పరస్పర ఫిర్యాదులు చేసుకోవడంతో ఇరువురు ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేశారు. రిమ్స్ సీఐ రామచంద్ర వివరాల మేరకు.. శ్రీరామ్‌నగర్‌లో చంద్రకాంత్ ఇంటివద్ద పెళ్లి వేడుకలు జరుగుతున్నాయి. అదే సమయంలో టీడీపీకి చెందిన ప్రచార రథం అక్కడకు చేరుకుంది. ప్రచార రథంలో మైకుసౌండ్ ఎక్కువ వస్తుండడంతో ఆ ఇంటి యజమాని పెళ్లి వేడుకలు జరుగుతున్నాయని, కాస్త సౌండ్ తగ్గించాలంటూ సూచించారు. దీంతో డ్రైవర సుధాకర్, ఇంటి యజమాని చంద్రకాంత్ మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో చంద్రకాంత్ రాయి తీసుకుని వాహన అద్దంపై విసరడంతో అద్దం ధ్వంసమైనట్లు తెలిపారు. ఇరువురు ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేశామని, కేవలం పెళ్లి వేడుకల కారణంగా సౌండ్ విషయమై ఇరువురి మధ్య మాటా మాటా పెరిగి గొడవ జరిగింది తప్ప, ఈ సంఘటనకు రాజకీయ పార్టీలకు ఎలాంటి సంబంధం లేదని సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి



రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ప్రసాద్‌బాబు

నందలూరు, ఏప్రిల్ 29: కారు ఢీకొనడంతో ఓ వృద్ధుడు మృతి చెందాడు. హైదరాబాదు నుంచి తిరుపతికి వెళుతున్న కారు, పుల్లంపేట నుంచి కడపకు వెళుతున్న మోపెడ్‌ను ఢీకొనడంతో యాపరాల ప్రసాద్‌బాబు (60) అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కడప ఆర్టీసీ కాలనీకి చెందిన వ్యక్తిగా గుర్తించారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ మహమ్మద్ అబ్దుల్ జహీర్ పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వన్‌స్టాప్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

● సీనియర్ సివిల్ జడ్జి బాబాఫక్రుద్దీన్

కడప(రూరల్), ఏప్రిల్ 29: ఆపదలో ఉన్న మహిళలు వన్‌స్టాప్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ సెక్రటరీ బాబాఫక్రుద్దీన్ పేర్కొన్నారు. సోమవారం రిమ్స్ ఆవరణంలోని వన్‌స్టాప్ సెంటర్‌ను విజిట్‌చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుగూ వన్‌స్టాప్ సెంటర్ ద్వారా పలు రకాల సేవలను అందించడం జరుగుతోందన్నారు. ఇక్కడ చట్టపరమైన సలహాలు, పోలీస్ సహాయం, మానసిక సలహాలు, వైద్యసహాయం, తాత్కాళిక ఆశ్రయం లాంటి సేవలు ఉంటాయన్నారు. గృహహింస, అత్యాచారాలు, లైంగిక వేదింపులు, యాసిడ్‌దాడులు, మహిళ అక్రమరవాణా, బాలలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, కిడ్నాప్, సైబర్ నేరాలు, వరకట్న వేదింపులు తదితర వాటిపై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. అనంతరం వన్‌స్టాప్ సెంటర్‌లోని రిజిస్టర్లను పరిశీలించారు.



రిజిస్టర్లను పరిశీలిస్తున్న జడ్జి బాబాఫక్రుద్దీన్

ఖాతాదారులకు నాణ్యమైన సేవలు

● ఏపీజీబీ జనరల్ మేనేజర్ సత్యప్రకాష్ సింగ్

కడప(మారుతీనగర్), ఏప్రిల్ 29: తమ బ్యాంక్ ఖాతాదారులకు నాణ్యమైన సేవలను అందించడమే లక్ష్యంగా మున్ముందుకు సాగుతున్నట్లు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ (ఏ.పి.జి.బి) స్పాన్సర్ బ్యాంక్ అయిన కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ సత్యప్రకాష్ సింగ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మరియాపురం సమీపంలో గల ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంక్ అందిస్తున్న డిపాజిట్లపై అధిక వడ్డీని, అన్ని రకాల సాంఘీక సంక్షేమ పథకాలను, ఆధునిక సాంకేతిక మాధ్యమాలు, ఆకర్షణీయమైన వడ్డీ రేట్లతో అన్ని రకాల రుణ సదుపాయాలను ఖాతాదారులకు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇదిలా వుండగా ఇతర వాణిజ్య బ్యాంకులతో సమానంగా డిజిటలైజేషన్ ప్రక్రియలో తమ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ముందుకు కొనసాగుతున్నదన్నారు. ప్రధానంగా బ్యాంక్ సర్వతోముఖాభివృద్ధికి సిబ్బంది నిజాయితీగా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు. సమావేశంలో బ్యాంక్ జీఎం కె.విజయభాస్కర్, ఆర్.గిరి, పి.ఆర్. పడగెట్వర్, సంజీవప్ప, పి.రాజేంద్రన్, రంజిత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న సత్యప్రకాష్‌సింగ్

తంబళ్లపల్లె రాజకీయాల్లో... టీఎన్, కలిచెర్ల ముద్ర

తంబళ్లపల్లెను శాసించిన వైనం ● ఇద్దరు మహిళలు..రెండేసిసార్లు ఎన్నిక

రాజకీయ ఎత్తులు, పైఎత్తులు, పరస్పర సహకారాలు వారి సొంతం ● శంకర్ రాకతో భూస్వామ్య కుటుంబాలకు చెక్


టీఎన్ అనసూయమ్మ


ఏవీ లక్ష్మీదేవమ్మ


తంబళ్లపల్లె మొదటి ఎమ్మెల్యే టీఎన్ వెంకట సుబ్బారెడ్డి


కె.నరసింహారెడ్డి


జి.శంకర్‌యాదవ్

మదనపల్లె, ఏప్రిల్ 29: తంబళ్లపల్లె రాజకీయాల్లో టీఎన్, కలిచెర్ల కుటుంబీకులు ప్రత్యేక ముద్ర వేసుకున్నాయి. రాజకీయంగా ఎత్తులకు పైఎత్తులు, పరస్పర సహకారాలు వీరిదే అగ్రస్థానంగా ఉండేది. భూసాములైన వీరినడుమే తంబళ్లపల్లె రాజకీయాలు తిరుగాడేవి. స్వాతంత్రం రాకముందు నుంచీ తంబళ్లపల్లె నల్లపరెడ్డిగారి కుటుంబీకులదే అగ్రస్థానం. ఉమ్మడి చిత్తూరు జిల్లా, ఉమ్మడి కడప జిల్లాలో చట్టసభలకు ఇద్దరు మహిళలు రెండేసి పర్యాయాలు ఎన్నికైన ఘనత కూడా వీరిదే. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని చట్టసభలకు ఏకగ్రీవంగా ఎంపికైన ఘనత కూడా టీఎన్ కుటుంబానిదే. ఇక్కడ ఆది నుంచీ టీఎన్, కలిచెర్ల కుటుంబాల మధ్య రాజకీయ పోరు నడిచింది. టీఎన్, కలిచెర్ల కుటుంబాలకు రాజకీయవేదిక అయిన తంబళ్లపల్లె నియోజకవర్గం 1955లో ఏర్పాటైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ తంబళ్లపల్లెకు 15సార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆరుసార్లు, టీడీపీ నాలుగుసార్లు, వైసీపీ ఒకసారి, స్వతంత్రపార్టీ ఒకసారి నెగ్గాయి. ముగ్గురు ఇండిపెండింట్లు విజయం సాధించడం విశేషం. నియోజకవర్గం ఏర్పడిన మొదటి సారిగా తంబళ్లపల్లెకు చెందిన టీఎన్ వెంకట సుబ్బారెడ్డి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇద్దరు మహిళలు రెండేసి పర్యాయాలు ఎమ్మెల్యేలుగా గెలుపొందడం తంబళ్లపల్లె నియోజక వర్గం ప్రత్యేకత. ఈ నియోజకవర్గంలో తండ్రీ కొడుకులు కలిచెర్ల నరసింహారెడ్డి, కలిచెర్ల ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యేలుగా గెలుపొందడం విశేషం. టీఎన్, కలిచెర్ల కుటుంబాల తర్వాత చెప్పుకోదగ్గ కుటుంబం ఏవీ ఉమాశంకర్‌రెడ్డిది. ఈ నియోజకవర్గంలో రెడ్ల ఆధిపత్యానికి గండికొడుతూ 2014లో టీడీపీ నుంచి జి.శంకర్‌యాదవ్ విజయం సాధించారు.

టీఎన్‌కుటుంబం రాజకీయ నేపథ్యం..

టీఎన్ కుటుంబాలకు రాజకీయ ఆద్యుడు టీఎన్‌రామకృష్ణారెడ్డి. 1925లో జస్టిస్ పార్టీతో రాజకీయ రంగప్రవేశం చేసి కాంగ్రెస్ రాజకీయ ఉద్దండుడు ఎం.అనంతశయనంతో పోటీపడి ఓడిపోయారు. 1933లో చిత్తూరు జిల్లా బోర్డు అధ్యక్షుడిగా, 1937లో ఉమ్మడి మద్రాస్ శాసనసభ్యుడిగా పోటీ చేసి గెలుపొందారు. టీఎన్ రామకృష్ణారెడ్డి సోదరుని కుమారుడు టీఎన్‌విశ్వనాథరెడ్డి 1952లో కాంగ్రెస్ నుంచి ఉమ్మడి మద్రాస్ ఎంపీగా ఏకగ్రీవంగా ఎన్నికవగా, 1962లోనూ మరో సారి ఎన్నికయ్యారు. 1964లో టీఎన్‌నాగిరెడ్డి జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గా, ఆయన కుమారుడు టీఎన్‌రఘు రామిరెడ్డి మదనపల్లె సమితి అధ్యక్షుడిగా, టౌన్ బ్యాంకు ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. మాజీ రాష్ట్రపతి నీలం సంజీవ రెడ్డితో టీఎన్‌నాగిరెడ్డి వియ్యం అందుకున్నారు. టీఎన్ శ్రీనివాసులురెడ్డి భార్య టీఎన్ ప్రమీలమ్మ తంబళ్లపల్లె తొలిమండల అధ్యక్షురాలిగా విజయం సాధించారు.

అధిపత్యపోరు వారిదే..!

నియోజకవర్గంలో టీఎన్, కలిచెర్ల కుటుంబాల మధ్య ఏళ్ల తరబడి రాజకీయ ఆధిపత్య పోరు సాగింది. 1962లో కలిచెర్ల నరసింహారెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయగా, అప్పటికే రెండుసార్లు విజయం సాధించిన టీఎన్‌వెంకటసుబ్బారెడ్డి ఓటమి చెందారు. 1967లో కలిచెర్ల సుధాకర్‌రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయగా, కాంగ్రెస్ అభ్యర్థి టీఎన్ అనసూయమ్మ గెలుపొందారు. తర్వాత 1972లో రెండుగా చీలిన కాంగ్రెస్‌లో ప్రత్యర్థులు టీఎన్‌అనసూయమ్మ కొత్త కాంగ్రెస్ నుంచి, రెడ్డి కాంగ్రెస్ నుంచి కలిచెర్ల సుధాకర్‌రెడ్డి పోటీచేయగా, అనసూయమ్మ విజయం సాధించారు. 1978లో జనతాపార్టీ అభ్యర్థిగా కలిచెర్ల సుధాకర్ రెడ్డి పోటీచేస్తే, టీఎన్ కుటుంబం రెడ్డికాంగ్రెస్ అభ్యర్థి ఎం.వి.కృష్ణారెడ్డిని బలపరిచింది. ఇదే ఎన్నికల్లో ఆవుల మోహన్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి విజయం సాధించారు. ఈ ఎన్నికల తర్వాత టీఎన్, కలిచెర్ల కుటుంబాల మధ్య రాజకీయ ఒప్పందం కుదిరింది. ఈనేపథ్యంలో 1983లో కొత్తగా వచ్చిన టీడీపీ తరఫున ఏవీఉమాశంకర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా ఆవుల మోహన్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా టీఎన్ శ్రీనివాసులురెడ్డి మధ్య ఏర్పడిన త్రిముఖ పోటీలో శ్రీనివాసులురెడ్డి విజయం సాధించారు. తదనంతర రాజకీయ పరిణామాల నేపథ్యంలో వీరి కుటుంబాల మధ్య సఖ్యత కొరవడింది. 1985, 1989లలో జరిగిన ఎన్నికల్లో టీఎన్‌కుటుంబం కాంగ్రెస్ తరఫున పోటీచేసినా గెలవలేక పోయింది. కొత్తగా టీడీపీ ఆవిర్భవించడం, బహుజనుల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. దీంతో రెండు కుటుంబాల మధ్య జరుగుతున్న రాజకీయ మార్పిడికి తెరపడింది. ఈక్రమంలో టీఎన్, కుటుంబం రాజకీయాలకు దూరంగా ఉండగా, 2014 ఎన్నికల వరకూ కలిచెర్ల కుటుంబం ప్రత్యక్ష రాజకీయాల్లో కొంతప్రభావం చూపినా అదే ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గీయుడు జి.శంకర్‌యాదవ్ గెలుపుతో కలిచెర్ల కుటుంబం పూర్తిగా దూరం అవడమే కాదు భూస్వామ్య కుటుంబాల చరిత్రను బద్దలు కొట్టారని చెప్పవచ్చు.

తంబళ్లపల్లె నియోజకవర్గం

గణాంకాలు...

నియోజకవర్గం పేరు: తంబళ్లపల్లె

మండలాలు: తంబళ్లపల్లె, ములకలచెరువు, బి.కొత్తకోట, కురబలకోట, పెద్దతిప్పసముద్రం, పెద్దమండ్యం

స్త్రీలు : 1,13,804 మంది

పురుషులు: 1,10,308 మంది

ఇతరులు: 12 మంది

మొత్తం ఓటర్లు : 2,24,124 మంది



1952	టీ ఎన్ వెంకటసుబ్బారెడ్డి	కాంగ్రెస్
1955	టీ ఎన్ వెంటకసుబ్బారెడ్డి	ఏకగ్రీవం...
1962	కే నరసింహారెడ్డి	స్వతంత్రం
1967	టీ ఎన్ అనసూయమ్మ	కాంగ్రెస్
1972	టీ ఎన్ అనసూయమ్మ	కాంగ్రెస్
1978	ఆవుల మోహన్‌రెడి	కాంగ్రెస్
1983	టీ ఎన్ శ్రీనివాసులురెడ్డి	స్వతంత్రం
1985	ఏ వీ లక్ష్మీదేవమ్మ	టీడీపీ
1989	కలిచెర్ల ప్రభాకర్‌రెడ్డి	స్వతంత్రం
1994	ఏ వీ లక్ష్మీదేవమ్మ	టీడీపీ
1999	కలిచెర్ల ప్రభాకర్‌రెడి	కాంగ్రెస్
2004	కలిచెర్ల ప్రభాకర్‌రెడ్డి	కాంగ్రెస్
2009	ఏ వీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి	టీడీపీ
2014	జి.శంకర్‌యాదవ్	టీడీపీ
2019	పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి	వైసీపీ

బలమైన సెంటిమెంట్


సుగవాసి బాలసుబ్రమణ్యంకు దిష్టి తీస్తున్న మహిళ

రాజంపేట, ఏప్రిల్ 29: నేటి కంప్యూటర్ యుగంలోనూ తరతరాలుగా వస్తున్న కొన్ని సెంటిమెంట్లు బలపడుతూనే ఉన్నాయి. రాజంపేట టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంకు ఊరూరా ఎర్రనీళ్లతో దిష్టి, గుమ్మడి కాయలు కొట్టి దిష్టితీయడం జరుగుతోంది. సామాన్యుడి నుంచి ఐఏఎస్ వరకు ఈ సెంటిమెంటును మాత్రం వీడడం లేదు. ఏదైనా కార్యం జరిగినా పెళ్ళిళ్లు, పేరంటాలు, ఉత్సవాలు, ఒక్కటేంటి చిన్నపిల్లలు బడికి పోవడాలు, రావడాలు, విదేశీ యాగమనాలు, రాజకీయ నేతలు పదవులు పొందే సందర్భాల్లో దిష్టితీయడమన్నది ఒక పెద్ద సంప్రదాయమై పోయింది. పెద్దపెద్ద చదువులు చదువుకున్న డాక్టర్లు, ఇంజనీర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు ఇలా చెప్పుకుంటూ పోతే ఈ దిష్టి తీయడం, తీయించుకోవడం పరిపాటిగా మారిపోయింది. ఈ దిష్టి అనేక రకాలుగా తీస్తుంటారు. పొరక పుల్లలు, ఉప్పుతోనూ, ఎర్రనీళ్లు, వెంట్రుకలతోనూ, కొబ్బరితోనూ, చెప్పులతోనూ, గుమ్మడికాయలు, టెంకాయలు, నిమ్మకాలు ఇలా ఆయా ప్రాంతాలను బట్టి దిష్టి తీస్తుంటారు. ఈకోవలోనే ప్రస్తుత ఎన్నికల సమయంలో అభ్యర్థుల ప్రచా రాల సందర్భంగా తమ అభ్యర్థులు గెలుపొందాలని, పదిమంది కళ్లు అతనిపై పడకూడ దని, పడితే అది దిష్టి అని, ఈ దిష్టి వల్ల అనర్థాలు జరుగుతాయని పలు రూపేణా ఈ దిష్టిని తీస్తుంటారు. ఏదైతేనేం ఇంతటి కంప్యూటర్ టెక్నాలజీలో ఈ దిష్టి అనేది మరింత బలపడటం ఒకింత ఆశ్చర్యాన్ని గురిచేస్తోంది.

సీఎం వస్తున్నారనీ... డివైడర్లపై వేటు

మైదుకూరు, ఏప్రిల్ 29: మొదటి నుంచీ జగన్ విధ్వంస పాలన సాగిస్తున్నారని పలువురు విమర్శించేవారు. అంతేకాకుండా ఆయన పర్యటన ఎక్కడ జరిగినా ఆ ప్రాంతంలో చెట్లను తొలగించడం ఆనవాయితీగా మారింది. దీన్ని చూస్తే జగన్ పచ్చదనంపై పగబట్టినట్లు అనుమానాలున్నాయి. ప్రస్తుతం మంగళవారం స్థానిక ప్రొద్దుటూరు రోడ్డులో జగన్ ప్రచారసభ నిర్వహిస్తు న్నారు. అక్కడ రోడ్డు మధ్యలో ఉన్న డివైండర్‌పై వేటు పడింది. డివైండర్లలో మలుపు వద్ద దాదాపు 6 అడుగుల మేరకు రెండు ప్రాంతాల్లో పగలు గొట్టారు.


మలుపు వద్ద డివైడర్‌ను పగలగొట్టిన దృశ్యం

ప్రచారానికి పరిమితులు ఉన్నాయి

కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 29: ఎన్నికల్లో పర్యావరణ చట్టాలు, నిబంధనలను నేతలంతా పాటించాలి. మైకుల గోలతో హోరెత్తిస్తే చట్టం తన పని తాను చేసుకుంటుంది. డీజే సౌండ్, పెద్దపెద్ద స్పీకర్లతో గోల చేస్తే శబ్ధ కాలుష్యం కింద కేసులు పెడతామని అధికారులు చెబుతున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఏఏ ప్రాంతాల్లో ఎంత శబ్ధం అనుమతిస్తారనే వివరాలు ఇలా ఉన్నాయి. ప్రచారంలో నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా, జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉంది. ఆయా ప్రాంతాల్లో ఉండాల్సిన శబ్ధ తీవ్రత నివాస ప్రాంతాల్లో 45 నుంచి 55 డెసిబుల్స్, వైద్యశాలలు, విద్యాలయాలు, న్యాయస్థానాల సమీపంలో 40 నుంచి 50 డెసిబుల్స్, వ్యాపార ప్రాంతాల్లో 55 నుంచి 65, పారిశ్రామిక ప్రాంతాల్లో 70 నుంచి 75 డెసిబుల్స్ మించి శబ్ధం చేయకూడదు.

వారెవ్వా...

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం

పెద్దమండ్యం, తంబళ్లపల్లె రోడ్‌షోలో బాలకృష్ణ డూప్


పెద్దమండ్యం రోడ్‌షోలో డూప్ బాలకృష్ణ, టీడీపీ నేతలు

పెద్దమండ్యం, ఏప్రిల్ 29: రాష్ట్రంలో టీడీపీ అధికారంలో రాగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తారని టీడీపీ మ్యానిఫెస్టో అంశాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు తెలియజేయాలని తంబళ్లపల్లి టీడీపీ జనసేన బీజేపీ నేతలు విశ్వనాధరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, గంగాధర పేర్కొన్నారు. తంబళ్లపల్లి కూటమి అభ్యర్థి దాసరిపల్లి జయ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కూటమి ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డి గెలుపు కోసం పెద్దమండ్యంలో సోమవారం డూప్ బాలకృష్ణ రోడ్ షో నిర్వహించారు. అధిక సంఖ్యలో టీడీపీ జనసేన బీజేపీ నేతలు డూప్ బాలకృష్ణకు ఘన స్వాగతం పలికారు. పెద్దమండ్యంలో ప్రధాన రహదారుల్లో రోడ్డు షో జరిగింది. అనంతరం పెద్దమండ్యంలో కూటమి నేతలు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కూటమి మండల నేతలు గంగాధర, ప్రభాకర రెడ్డి, నాగేశ్వరరెడ్డి, బాబురెడ్డి, తుమ్మల మహేశ్వర, రెడ్డిబాషా, చలపతి, పవన్‌కుమార్ రెడ్డి, సాంబ, మోహన, రమణ, శివారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ పథకాలతో జీవితాల్లో వెలుగు

తంబళ్లపల్లె, ఏప్రిల్ 29: టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగు నిండుతుందని టీడీపీ నేతలు అన్నారు. సోమవారం టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు డూప్ బాలకృష్ణతో కలసి తంబళ్లపల్లె మండల కేంద్రంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా డూప్ బాలకృష్ణ ప్రచార రథంపై నుంచి అచ్చం బాలకృష్ణ లాగా హావాబావాలు ప్రదర్శిస్తూ రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. టీడీపీ నాయకులు టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలుచేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా జయచంద్రారెడ్డిని, కమలం గుర్తుకు ఓటేసి ఎంపీగా కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు మాజీ జడ్పీటీసీ రామచంద్ర, సాంబశివారెడ్డి, శంకర్‌రెడ్డి, రాజారెడ్డి, వీరాంజనేయులు, నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన పార్టీల అభ్యర్థుల పేరుతో డమ్మీ అభ్యర్థుల పోటీ

● తలపట్టుకుంటున్న అభ్యర్థులు

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 29: ఎన్నికల బరిలో నిలిచే ప్రధాన పార్టీల అభ్యర్థులను ఎలాగైనా ఓడించాలని ప్రత్యర్థులు ఎత్తులు వేస్తున్నారు. ఇది గమనించిన ప్రత్యుర్థులు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లో టీడీపీ, వైసీపీ అభ్యర్థుల పేర్లను పోలిన ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. దీంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు తలలు పట్టుకున్నారు. మదనపల్లె టీడీపీ అభ్యర్థిగా ఎం.షాజహాన్‌బాషా పోటీలో వుండగా షాజహాన్ పేరు గల అభ్యర్థిని ప్రత్యర్థులు పోటీలో నిలిపారు. దీంతో ఓటరు ఈవీఎంలో పేరు చూసి ఓటు వేసే సమయంలో తికమకపడే అవకాశం వుంది. వైసీపీ అభ్యర్థి ఎస్.నిస్సార్‌అహ్మద్ పోటీ చేస్తుండగా షేక్ నిస్సార్ అహ్మద్ పేరిట ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి ఎన్నికల బరిలో నిలిచారు. తంబళ్లపల్లె నియోజవర్గంలో టీడీపీ అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి పోటీలో వుండగా ప్రత్యర్థులు డి.జయచంద్రారెడ్డి పేరుగల వ్యక్తితో ఇండిపెండెంట్‌గా ఎన్నికల బరిలో నిలిపారు. ఇదిలా వుండగా వైసీపీ అభ్యర్థి పి.ద్వారకనాథరెడ్డి ఎన్నికల పోటీలో వుండగా వై.ద్వారకనాథరెడ్డి పేరుగల వ్యక్తిని ప్రత్యర్థులు ఎన్నికల బరిలో నిలిపారు. మొత్తం మీద ఈవీఎంలో ఒకే పేర్లు రెండేసి వుండడంతో ఓటర్లు కన్‌ఫ్యూజ్ అయ్యే అవకాశం వుంది. కాకపోతే పోలింగ్ రోజున ఓటర్లు గుర్తులను చూసి ఓట్లు వేస్తే ఏ సమస్యా వుండదు.

శిలాఫలకాలతో సరి...!

● వెక్కిరిస్తున్న రాజోలి శిలాఫలకం
● మళ్లీ నిన్ను నమ్మం జగన్
● ఎందుకొస్తున్నావ్ జగనా...?

మైదుకూరు, ఏప్రిల్ 29: ముఖ్యమంత్రిగా జగన్ హామీలన్నీ ఒక మాయ కనికట్టు అని పలువురు ఎన్నికల పరిశీలకులు విమర్శిస్తున్నారు. రాజోలి జలాశయానికి అటు తండ్రి రాజశేఖర్‌రెడ్డితో పాటు ఇటు సీఎం జగన్ శంకుస్థాపన చేసిన శిలాఫలాలు ఇప్పటికీ వెక్కిరిస్తున్నాయి. పనులు కాసింత దూరం కూడా వెళ్లకుండా అలాగే నిలబడి పోయాయి. సార్వత్రిక ఎన్నికలు మళ్లీ వచ్చాయి. సీఎం జగన్ మంగళవారం ఎన్నికల ప్రచార నిమిత్తం మైదుకూరుకు వస్తున్నారు. దీంతో నియోజకవర్గ ప్రజలు రాజోలి జలాశయం సహా కుందూ ఎత్తిపోతల పథకం, మైదుకూరులో కేపీ ఉల్లి పరి శోధన సంస్థ, శీతల గిడ్డంగులు, మైదుకూరు అభివృద్ధి, సుందరీకరణ పేరుతో రూ.215 కోట్లతో అంచనాలు వేశారు. కానీ ఒక్క పని కూడా వైసీపీ ప్రభుత్వంలో ముందుకు సాగలేదు. మైదుకూరు పేరుకే మున్సిపాలిటీ అయినా ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోలేక పోవడంతో నియోజకవర్గ ప్రజలు ఆగ్రహిస్తున్నారు.

2019 డిసెంబరు 23న దువ్వూరు మండలం పెద్ద జొన్నవరం వద్ద శంకుస్థాపన రోజున సీఎం జగన్ అన్న మాటలివి...

'కుందూ నదిపై ఎత్తిపోతల పథకం ఏర్పాటు కోసం అక్షరాల రూ.564 కోట్లు కేటాయిస్తున్నాం. 8 టీఎంసీల నీటిని ఎస్‌ఆర్ 1 ద్వారా బ్రహ్మంసాగర్ జలాశయాన్ని నింపుతాం. దీనికింద 90 వేల ఎకరాలు సహా 72 చిన్న నీటి పారుదల చెరువుల కింద 35 వేల ఎకరాలు ఆయకట్టు స్థిరీకరిస్తున్నాం. అంతేగాక మైదుకూరు, బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో లక్షలాది మందికి సురక్షిత తాగునీటి ఢోకా లేకుండా చేయబోతున్నాం. ఆర్టీపీపీకి కూడా 1.4 టీఎంసీల నీటిని పుష్కలంగా అందించవచ్చు.'


వెక్కిరిస్తున్న రాజోలి జలాశయం శిలాఫలకం


అదే రోజు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి సభలో మాట్లాడుతూ 'మైదుకూరు, బద్వేలు సస్యశ్యామలం చేసేందుకు సీఎం జగన్ ఎత్తిపోతల పథకను శం కు స్థాపన చేశారు. ఈ పనులకు ఖచ్చితంగా నెల రోజుల్లోపే ప్రారంభి, వచ్చే మూడేళ్లలో పూర్తి చేసి రైతులకు రెండు కార్లకు నీళ్ళవ్వడంతో పాటు రైతులు సుఖ శాంతులతో ఉండేలా చేస్తాం'

ఒకరు రాష్ట్రానికే సీఎం, మరొకరు మైదుకూరు నియోజకవర్గం బాస్ ఇలా ఇద్దరూ మాట ఇచ్చి మడమ తిప్పారు.

వర్షాభావంతో తెలుగుగంగ రిజర్వాయర్‌కు అధికారులు నీరివ్వలేక పోయారు. దువ్వూరు మండలం పెద్ద జొన్నారం వద్ద కుందూ నదిపై ఎత్తి పోతల పథకం ఏర్పాటు చేసి ఉంటే తెలుగు గంగ రెండు ఉప జలాశయాలు బ్రహ్మంసాగర్‌లోనూ జలకళ ఉండేది. దువ్వూరు మండలం చల్లబసాయిపల్లె వద్ద ఉన్న 1వ ఉప జలాశయంలో 2.133 టీఎం సీలు నీరు నిల్వ, మైదుకూరు మండలం గంజికుంట వద్ద ఉన్న 2వ జలాశ యంలో 2.44 టీఎంసీల నీరు, బి మఠం ఉద్ద బ్రహ్మంసాగర్‌లో 17.73 టీఎంసీల నీరు నిల్వ చేసుకు నే అవకాశముంది. అయితే పాలకుల నిర్లక్ష్యంగా ఉపజలాశయాల్లో 0.2 నుంచి 0.5, బ్రహ్మంసాగర్‌లో 4 టీఎంసీల నీటి నిల్వ చేసుకోలేపోతున్నాం. అదే ఎత్తి పోతల ఏర్పాటు చేసి ఉంటే నీటి నిల్వ పుష్కలంగా ఉండడం, తాగు, సాగు నీటికి ఢోకా ఉండేది కాదు. శంకు స్థాపన చేసి నాలుగున్నరేళ్లవుతున్నా ఇంత వరకూ ఆ పనులు ఊసే లేదు. టెండరు దక్కించుకున్న కాంట్రాక్టరు పనులు అప్పగించ లేదు. 48 ఎకరాలు భూసేకరణ చేయాల్సియుండగా అదీ కూడా స్థితీగతి లేకుండా పోయింది. సీఎం జగన్, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఇద్దరూ మాట ఇచ్చి తప్పారు. !

రాజోలి జలాశయందీ అదే దారి...

2008 డిసెంబరు 23న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాజోలి రిజర్వాయర్ నిర్మాణం కోసం శంకు స్థాపన చేశారు. ఆయన హయాంలో నిర్మించక పోవడంతో, అధికారం కోసం పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం తిరిగి ఎత్తి పోతల పథకం శంకుస్థాపన రోజే రాజోలి ఆనకట్ట వద్ద జలాశయం నిర్మించేందుకు జగన్ శంకుస్థాపన చేశారు. ఇందుకు రూ. 1357.20 కోట్ల అంచనాతో 2.95 టీఎంసీల సామర్థ్యంతో జలాశయం నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. అయితే పదవీకాలం ముగుస్తున్నా నేటికీ పనులు ప్రారంభం కాలేదు. శిలా పలకంలో మాత్రం 91 వేల ఆయకట్టు స్థీరీకరణకు 2.95 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజక్టు నిర్మించే విధంగా పేర్కొంది. కాని ఆ శిలా ఫలకం ఇప్పటికీ వెక్కిరిస్తోంది. జగనన్నా !


ఉపజలాశయం (ఫైల్ ఫొటో)

రాచమల్లు అరాచకపాలనకు చరమగీతం పాడండి





34 వవార్డు ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, శంకరాపురం ప్రచారంలో పాల్గొన్న వరదరాజులరెడ్డి, నారాయణరెడ్డి

ప్రొద్దుటూరు,ఏప్రిల్ 29 : వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి అరాచకపాలనకు వచ్చే ఎన్నికల్లో చరమగీతం పాడాలని టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. సోమవారం 34 వవార్డు విజయ నగరంవీధి, దేవాంగపేట వీధులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలపై కరపత్రాలతో ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, ఆసం రఘురామిరెడ్డి, వీఎస్ ముక్తియార్, వైఎస్ జబీవుల్లా, ఈవీసుధాకర్‌రెడ్డి,వద్ది బాలుడు, అమీర్, ,లక్ష్మిరెడ్డి,ఘంటశాల వెంకటేశ్వర్లు , నల్లబోతుల నాగరాజు,చిట్టే వీరప్రతాప్, ఉట్టి పవన్, కాటం వంశీ, గిద్దలూరు విజయ్, మచ్చా తరుణ్, కాటం వినోద్, వెంకటసుబ్బయ్య, రఘు, గిరి, భూసి పాల్గొన్నారు

టీడీపీతోనే యువకుల భవిష్యత్తు..: టీడీపీ అధికారంలోకి వస్తేనే యువకుల భవిష్యత్తుకు భరోసా దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మనువడు టీడీపీ యువనాయకుడు మెట్టుపల్లి అమల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అనిబిసెంటు మున్సిపల్ హైస్కూలు గ్రౌండ్ వైఎంఆర్ కాలనీ పార్కులలో యువకులతో అమల్‌రెడ్డి కలిశారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులైన నంద్యాల వరద రాజులరెడ్డి చదిపిరాళ్ళ భూపేశ్‌రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చీమల రాజశేకర్‌రెడ్డితదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన 30 కుటుంబాలు..: వైసీపీ పతనం అంచున వున్న పార్టీ అని టీడీపీ నేత నంద్యాల కొండారెడ్డి పేర్కొన్నారు. సోమవారం సంజీవ నగర్‌లో గాలిపోతుల సుదర్శన్ ఆధ్వర్యంలో వైసీపీనుంచి 30 కుటుంబాలు చేరాయి.వీరందరికి నంద్యాల కొండారెడ్డి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో గాలిపోతుల క్రిష్టఫర్,దియాకుమార్, గాలి పోతుల ఏసన్న, ఏటూరి వెంకటయ్య, కోగటం మణి, కంసాల వినయ్ కుమార్,బీరం సుభద్ర ,తీట్ల సుశీల, మంచాల విజయవున్నారు. కార్యక్రమం లో రమణ, ఒన్నేసు, మేసోబు,ఆనందరావు, రామాంజనేయులు, మద్దిలేటి జనసేన నేత పత్తి శివకళ్యాణ్ పాల్గొన్నారు.

ఇంటింటికి టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు..: ఇంటింటికి టీడీపీ సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమ పాలన అందిస్తుందని మాజీ ఎమ్మెల్యే వరద రాజులరెడ్డి కుమార్తెలు అనురాధ, అరుణమ్మ, కోడలు మీనా, మనుమ రాళ్లు కోమల్, శిల్ప, రమణి, చమేలి, వసంత, గురులక్ష్మి పేర్కొ న్నారు. సోమవారం కొత్తపల్లె పంచాయితీలోని మత్సకాలనీ రాజేశ్వరి కాలనీ లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శివచంద్రా రెడ్డి, సతీమణి శోభారాణి, బబ్బూరి సుబ్బయ్య, డిష్ సుబ్బయ్య, నరేష్, వెంకటేష్ వసంత,హసీనా,బోగాలలక్ష్మీనారాయణమ్మ,చీమలరాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాబోయేది చంద్రబాబు ప్రభుత్వం..: రాబోయేది చంద్రబాబు ప్రభుత్వం అని వరదరాజులరెడ్డి సోదరుడు నంద్యాల గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమ వారం సోములవారిపల్లె పంచాయతీ ఈశ్వర్‌రెడ్డినగర్ 2,3,4 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో నేతు బాలయ్య, నాగేశ్వరరావు, సుబ్బిరెడ్డి, చిన్నా శ్రీను, గంగాధర్, నాగేంద్ర,భస్కార్ ఖాసీం, హనుమంతరెడ్డి, చక్రి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ఓటమి తప్పదు..: వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ఎన్ని కుట్రలు కుతంత్రాలు అబద్ధాలు ప్రచారం చేసిన ప్రొద్దుటూరులో ఓటమి తప్పదని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజులరెడ్డి స్పష్టంచేశారు. సోమవారం మండల పరిధిలోని పెద్దశెట్టిపల్లె పంచాయితీ శంకరాపురం గ్రామంలో కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి ఎమ్మెల్యేఎంపీ అభ్యర్థులైన నంద్యాల వరద రాజులరెడ్డి, చదిపిరాళ్ల భూపేశ్‌రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపిం చాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, నంద్యాల కొండారెడ్డి, బచ్చులపుల్లయ్య, సర్పంచ్ శివచంద్రారెడ్డి, బోడెల బాబుల్‌రెడ్డి, ఈవీ సుధాకర్‌రెడ్డి, వంగనూరు మురళీధర్‌రెడ్డి, వైఎస్ జబీవుల్లా, చదిపిరాళ్ల వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

వైసీపీనుంచి టీడీపీలో చేరిన మారుతి ప్రసాద్‌రెడ్డి..: ప్రొద్దుటూరు మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ రామిరెడ్డి మారుతి ప్రసాద్‌రెడ్డి సోమవారం శంకరాపురంలోని స్వగ్రామంలో మాజీ ఎమ్మెల్యేవరదరాజులరెడ్డి,మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బోడెల బాబుల్‌రెడ్డి, పాల్గొనగా పార్టీలో చేరిన వారిలో ధనిరెడ్డి ప్రసాద్ రెడ్డి , ధనిరెడ్డి సుబ్బారెడ్డి, యత్తపు రాము, హరినాథరెడ్డి, లక్ష్మిరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ఎద్దుల మనోహర్‌రెడ్డి, వై.మారుతిప్రసాద్‌రెడ్డి, వై నాగమునిరెడ్డి, ఎం శ్రీనాథరెడ్డి, రామలింగారెడ్డి, సానారెడ్డి వున్నారు.



నంద్యాల కొండారెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరిన సంజీవనగర్ యువకులు



ఈశ్వరరెడ్డి నగర్ ప్రచారంలో పాల్గొన్న నంద్యాల గోవర్ధన్‌రెడ్డి

ప్రచారంలో దూసుకుపోతున్న పుట్టా





పుట్టా సుధాకర్‌యాదవ్ సమక్షంలో టీడీపీలో చేరుతున్న శెట్టివారిపల్లె, ముత్తులూరుపాడు గ్రామస్థులు

మైదుకూరు, ఏప్రిల్ 29 : సైకిల్ గుర్తుకు ఓట్లేసి గెలిపిస్తే జులై నెలలో వృద్ధులకు, వికలాంగులకు 7 వేలు చొప్పెన పెన్షన్ ఇస్తామని, మిగిలిన ప్రతి నెలా 4 వేలు చొప్పున మీ ఇంటి వద్దకే వచ్చి ఇస్తామని, అలాగే ఆర్టీసీ బస్సుల్లో ఆడవారికి ఉచితంగా ప్రయాణం చేయవచ్చంటూ టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేస్తూ మరో వైపు వైసీపీ అసమ్మతి వాదులకు టీడీపీలోకి చేర్చుకుంటూ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ మండల టీడీపీ నాయకులతో కలసి సోమవారం శెట్టివారిపల్లె, చిన్నయ్యగారిపల్లె గ్రామాల్లో ప్రచారం కోసం వెళ్లే అక్కడ గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు బ్రహ్మరథం పట్టారు. సైకిల్ గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని ప్రజలకు మరింత సేవ చేయడంతో పాటు మైదుకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో పయనింప చేస్తామన్నారు.అధికారం చేపట్టిన వెంటనే ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తామని, ఇంట్లో ఇద్దరు పిల్లలకు అమ్మ వడి, మహిళలకు నెలకు 1500 ఇస్తామన్నారు. ఈ మేరకు టీడీపీ విడుదల చేసిన మేనిఫెస్టోల కరపత్రాలను పంపిణీ చేశారు.

శెట్టివారిపల్లెలో 20 కుటుంబాలు చేరిక..: పట్టణ పరిధిలోని శెట్టివారిపల్లెకు చెందిన వైసీపీ నాయకులు నాదెండ్ల వీరయ్య, కాల్వపల్లి సిద్దయ్య, సుబ్బరాజు, సిద్దిక్, గౌస్ మొహిద్దీన్, ఖాసీం తదితరులకు చెందిన దాదాపు 20 కుటుంబాల వారు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టీడీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, నాయకులు ధనపాల జగన్, కొప్పర్తి మధుసూదనరెడ్డి, శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం యువకులు చేరిక...: మైదుకూరులో పలువురు ముస్లిం యువ కులు టీడీపీలోకి చేరారు. వైసీపీకి చెందిన అరీఫ్, రెహ్మాన్, అస్ఫాక్, అబ్దు ల్లా, తదితరులు పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టీడీపీలోకి చేరారు.

బ్రహ్మంగారిమఠం..: మైదుకూరు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్‌ను రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మైదు కూరు ఎమ్మెల్యేగా గెలిపించాలని సోమవారం బ్రహ్మంగారిమఠం మండలం లోని ఎర్రంపల్లె, బీసీకాలనీ, ఎస్సీ కాలనీ, ముగ్గురాళ్లపల్లె గ్రామాల్లోమండల ఎన్నికల ప్రచార సమన్వయకర్త పుట్టాఆనంద్‌యాదవ్ ఆధ్వర్యంలో ప్రచారాన్ని చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి రాబోవు రోజుల్లో టీడీపీ ప్రభుత్వం చేపట్టబోయే అమలు చేసే పథకాలగురించి ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలోచెన్నుపల్లిసుబ్బారెడ్డి, మడుమాల పోలిరెడ్డి, శ్రీయపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, సారే రామానాయుడు, సురేంద్రరెడ్డి, లింగాలదిన్నె ఓబులరెడ్డి, పూజా శివయ్యాదవ్, లగసాని గంగరాజు, లగసాని వీరయ్య, రవీంద్ర, బాలక్రిష్ణ, బసిరెడ్డి పోలిరెడ్డి, లింగాలదిన్నె పెంచలరెడ్డి, బసిరెడ్డి బాలదుగ్గిరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, నాగయ్య, లగసాని నాగరాజు, ఎర్రంపల్లెశంకర్, రసూల్, అంకిరెడ్డిపల్లె రామసుబ్బారెడ్డి, ఏ.చంద్రశేఖర్‌రెడ్డి, వి.నరసింహారెడ్డి, ఏ. బ్రహ్మానందరెడ్డి, వి.శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చాపాడు..: ఎన్నికల్లో తనను ఒక్కసారి ఎమ్మెల్యేగా దీవించాలని మైదుకూ రు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ గ్రామస్థులను కో రారు. విశ్వనాథపురం గ్రామంలో సోమవారం రాత్రి ఆయన ప్రచారం నిర్వ హించారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ రుణం తీర్చుకుంటానని తెలిపారు. ఈ ప్రచారంలో మండల టీడీపీ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి, పిచ్చపా టి మునిశేఖర్‌రెడ్డి, మాచనూరు సుబ్బరాయుడు, గురివిరెడ్డి, వేమారెడ్డి, వీ రశేఖర్‌రెడ్డి, మేకల బాబు, సుదర్శన్, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఖాజీపేట..: ప్రతి కార్యకర్త మైదుకూరు టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యా దవ్ కోసం పనిచేయాలని టీడీపీ మండలాధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, మండల ఇన్ చార్జి పుట్టా వెంకటస్వామి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొత్త నెల్లూరు, పాటిమీదపల్లె, పుల్లూరు హరిజవాడ గ్రామాల్లో ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆదినారాయణ రెడ్డి, నంద్యాల సుబ్బయ్య, ప్రతాప్‌రెడ్డి, దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి, రవికుమార్, దా సరి బాలక్రిష్ణయాదవ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి 20 కుటుంబాలు చేరిక..: మైదుకూరు టీడీపీ అభ్యర్థి పుట్టాసుధాకర్‌యాదవ్ స్వగృహంలో ముత్తలూరుపాడుకు చెందిన వైసీపీ నాయకులు వెంకటచలపతి, శ్రీనివాసులు, నడిపి రామయ్య, సుబ్బ రాయుడు అనుచర వర్గం సర్పంచ్ వెంకటసుబ్బయ్య యాదవ్ ఆధ్వర్యం లో, పుట్టా సుధాకర్‌యాదవ్ సమక్షంలో దాదాపు 20 కుటుంబాలు టీడీపీ లో చేరారు. ఈ కార్యక్రమంలో పెద్దరామయ్య, రమణ, గంగులచింతారామ య్య, వెంకటరామయ్య, తదితరులు పాల్గొన్నారు.



బి.మఠం..ఎర్రంపల్లె గ్రామంలో ప్రచారం చేస్తున్న పుట్టా ఆనంద్‌యాదవ్



చాపాడులో మహిళలకు పథకాలు వివరిస్తున్న పుట్టా సుధాకర్‌యాదవ్

'సరైన గుర్తింపు లేకనే రాజీనామా'

మైదుకూరు, ఏప్రిల్ 29 : వైసీపీకి ఎంతో సేవ చేశా, కష్టపడిన వారికి సరైన గుర్తింపు లేదంటూ యువజన రాష్ట్ర కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్లు తప్పెట శశిధర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మైదుకూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2019లో వైసీపీ గెలుపు కోసం కమలాపురం, బద్వేలు, తిరుపతి వెళ్లి ప్రచారం చేసి గెలిపించానన్నారు. కరోనా సమయంలో ప్రజలకు సేవలు చేసినా వైసీపీలో సరైన గౌరవం లేదని పదవితో పాటు సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

డీఎల్‌ను కలిసిన కూనవారిపల్లె గ్రామస్థులు

ఖాజీపేట, ఏప్రిల్ 29: మండల పరిధిలోని కూనవారిపల్లె టీడీపీ నాయకులు మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డిని సోమవారం కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థులు కలిసికట్టుగా రావడం సంతోషక రంగా ఉందన్నారు. మరో 10 రోజుల్లో జరిగే ఎన్నికల్లో పుట్టా సుధాకర్‌యాదవ్ కోసం అందరూ కృషి చేసి మెజార్టీ వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీ పీ నాయకులు మామిళ్ల క్రిష్టారెడ్డి, ఆర్.సుబ్బిరెడ్డి, గోసుల యల్లారెడ్డి, తుమ్మా నాగ ప్రతాప్‌రెడ్డి, కూన చిన్నారెడ్డి, కొండు వెంకటరెడ్డి, లక్కు సుబ్బారెడ్డి, ఆర్ట్స్‌కాలేజీ మాజీ చైర్మన్ తుపాకుల గంగాధర్‌రెడ్డి, నాగపట్నం రామసుబ్బయ్య, నరసయ్య తది తరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఉరుసు మహోత్సవం

జమ్మలమడుగు, ఏప్రిల్ 29: జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని పెన్నానది ఒడ్డున వెలసిన హజరత్ సయ్యద్‌షా గూడుమస్తాన్‌వారి ఉరుసు మే 1వ తేదీ నుంచి ప్రారంభం కానుందని దర్గా కమిటీవారు తెలిపారు. 1వ తేదీ నిషాన్, 2వ తేదీ గంధం, 3న ఉరుసు, 4న జియారత్ కార్యక్రమంతో ఉరుసు ముగుస్తుంది. నిషాన్‌రోజు దర్గా వద్ద కమిటీ వారిలో దాదాఖలందర్, మహమ్మద్ హనీఫ్, నూర్ మహమ్మద్ వారి ఇంటి వద్ద నుంచి దర్గా వద్దకు నిషాన్, ఫాతెహాలు చేరుతాయి.

2న గంధం ఎస్.హాజీబాష, ఎస్.మహబూబ్ వారి ఇంటి నుంచి దర్గాకు చేరును. అదే రోజు రాత్రి దర్గా ప్రాంగణంలో పాటకచ్చేరి, తదితర కార్యక్రమాలు జరుగుతాయి. 3న ముంబైవారిచే గొప్ప ఖవ్వాలి ఉంది. జియారత్‌రోజు ఉదయం 6 గంటలకు మైలవరం మండలం దొమ్మరనంద్యాల గ్రామం నుంచి పెన్నానది గుండా పెద్దజెండా దర్గా వద్దకు అర్పిస్తారు.

అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటించాలి

జమ్మలమడుగు అసెంబ్లీ అబ్జర్వర్ భానుదాస్‌పలావే

జమ్మలమడుగు, ఏప్రిల్ 29: జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ భానుదాస్ పలావే సూచించారు. సోమవారం రాత్రి జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభకు పోటీచేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి తెలియజేస్తున్నామని, ప్రతి ఒక్కరూ కచ్చితంగా గుర్తు పెట్టుకోవాలన్నారు. ప్రచారానికి సంబంధించి ముందస్తుగా అనుమతులు సువిధ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. అభ్యర్థుల సమక్షంలో ఈవీఎంల వెరిఫికేషన్ ఉంటుందన్నారు. పోలింగ్ ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్ల పై తెలిపారు. జమ్మలమడుగులోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో పోస్టల్ బాలెట్ల సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. 85 సంవత్సరాల వయస్సు పైబడి పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వినియోగించుకోలేని వారికి ఇంటివద్ద ఓటింగ్ ఏర్పాటు చేయడమైందన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ఖర్చు విషయంలో నియమ నిబంధనలు పాటించాలని, లేకపోతే చర్యలు తప్పవన్నారు.

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సీఎం కావాల్సిందే

● మళ్లీ జగన్ వస్తే మీ ఆస్తులు అమ్ముకుంటారు ● కడప ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి



ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని శంకరాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న భూపేష్‌రెడ్డి



బి.కోడూరులో మాట్లాడుతున్న భూపేష్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యే అభ్యర్థి రోశన్న, రితేష్‌కుమార్

కడప, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): మన రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరిలా తయారైందని, ఒకప్పుడు పొరుగు రాష్ట్రాల్లో ఏపీ అంటే నెంబర్ వన్ అని, ఈరోజు మనం జీరో అయ్యామని కడప పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి అన్నారు. జగన్ పాలనలో ఏపీ అంటే దౌర్జన్యాలు, భూకబ్జాలు, అక్రమ కేసులు, మర్డర్లు, ప్రశ్నించే వారిని ఇబ్బందిపెట్టడం అన్నారు.అందరికి మంచిరోజులు రావాలంటే చంద్రబాబు సీఎం కావాలన్నారు. భూపేష్ రెడ్డి సోమవారం ప్రొద్దుటూరు, బద్వేల్ నియోజకవర్గాల్లో ప్రచారాల్లో పాల్గొన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని శంకరాపురం గ్రామపంచాయతీలో టీడీపీ అభ్యర్థి వరదరాజులరెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇక బద్వేల్ నియోజకవర్గంలోని బి.కోడూరులో బీజేపీ అభ్యర్థి బొజ్జ రోశన్న, టీడీపీ యువనేత రితేష్‌కుమార్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. జిల్లాలో భూపేష్‌రెడ్డి పర్యటనకు అపూర్వ స్పందన లభించింది. కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లావాసి జగన్ సీఎంగా ఉన్నప్పటికి కడప జిల్లా అభివృద్ధి శూన్యమేనన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే ఉక్కు ఫ్యాక్టరీ పూర్తయ్యేదన్నారు. తాను ఎంపీగా గెలిస్తే కడప రూపురేఖలు మారుస్తానన్నారు. ప్రొద్దుటూరును శాంతియుత పట్టణంగా మారుస్తా. కడపలో పరిశ్రమలు నెలకొల్పే అవకాశాల ఉన్నాయి. ఖనిజం, విండ్‌పవర్, సోలార్ పవర్ ప్రాజెక్టులకు అనువైన గడ్డ. కొప్పర్తి పారిశ్రామిక వాడకు పరిశ్రమలు తీసుకొచ్చే ఏర్పాటుచేస్తాను.

రాష్ట్ర ప్రగతి కాంగ్రెస్‌తోనే సాధ్యం

మైదుకూరు, ఏప్రిల్ 29 :అధోగతి పట్టిన రాష్ట్రం ప్రగతిపథంలో నడవాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని రాష్ట్రనాయకుడు నర్రెడి తులసిరెడ్డి పేర్కొన్నారు. ఆయన మైదుకూరులో విలేకరు లతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన పథకాలతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుండ్లకుంట శ్రీరాములు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి

జమ్మలమడుగు, ఏప్రిల్ 29: జమ్మలమడుగు పట్టణంలో సోమవారం జమ్మలమడుగు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి పాముల బ్రహ్మానందరెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. అలాగే స్వతంత్ర అభ్యర్థి అల్లె ప్రభావతి మండలంలోని ఎస్.ఉప్పలపాడు గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఆశీర్వదించి గెలిపించండి... అండగా ఉంటాం...





బద్వేలు.. రెడ్డెయ్య మఠం వీధిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బొజ్జ రోశన్న, ప్రచారంలో భాగంగా దోసెలు వేస్తున్న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న

బద్వేలుటౌన్ ఏప్రిల్ 29 : తనను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలకు సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి అండగాఉంటామని కూటమి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని గాంధ్లవీధి, రెడ్డెయ్యమఠం వీధుల్లో ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోశన్నను గెలిపించాలంటూ ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వెంగల్‌రెడ్డి, కౌన్సిలర్‌సునీత, ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణ, టీడీపీనాయకులు రాగిమాను ప్రతాప్‌కుమార్, ప్రసాద్, మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణా, మాచుపల్లె క్రిష్టారెడ్డి, సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, రమేష్, సురేంద్ర, డీపీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను దగాచేయడమే వైసీపీప్రభుత్వ లక్ష్యం..: ప్రజలను మోసం చేయడం వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని ఉమ్మడి బీజేపీ అభ్యర్థిబొజ్జ రోశన్న, రాగిమాను ప్రతాప్‌కుమార్, సీనియర్ న్యాయవాది పీపీఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని మైదుకూరురోడ్, గుప్తానగర్, వాసవీ అపార్ట్‌మెంట్ కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వెంగల్‌రెడ్డి, పెరుగు వెంకటయ్య, ప్రసాద్‌నాయుడు, మిత్తికాయల రమణ, సింగసాని విజయ్, గురురాజా, అలంగీర్, జనసేన నాయకులు వెంకటసుబ్బయ్య, వెంకటేశ్వర్లు, రమేష్, సురేంద్ర, రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

20 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి...

కాశినాయన ఏప్రిల్29: టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని బద్వేల్ టీడీపీ నాయకురాలు మాజీ ఎమ్మెల్యే కే.విజయమ్మ, యువనేత రితీష్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వడ్డమాను గ్రామానికి ఎం.నారాయణ, ఓబులేసు,చంద్రయ్య,చిన్నయ్యగురుకుమార్,మధు,ఎం.అనిల్‌కుమార్,ఎం.వెంకటరమణ తదితర 20 కుంటుంబాలవారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోశన్న కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు బంగారు గుర్విరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు రాజారెడ్డి, ఎం.విజయ్‌కుమార్‌రెడ్డి, చిన్నపు రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల..: బద్వేలు కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న గెలుపు కోసం పోరుమామిళ్లలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం చేశారు. సోమవారం వారు 49వ పోలింగ్ బూత్ పరిధి లోని 1వవార్డు, కాపు వీధి, అమ్మవారిజశాల వీధి, రామాయణపువీధిలో ప్రచారం నిర్వహించి ఎన్నికల మేనిఫెస్టోలోని పథకాలు వివరిస్తూ రోశన్నను ఎమ్మెల్యే అభ్యర్థిగా, ఎంపీ అభ్యర్థిగా భూపేష్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేశారు. అలాగటే కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న సోదరుడు బొజ్జచిన్నయ్య తన అన్నను గెలిపించాలని మండలంలోని పాతిమాపురం, ఎస్సీ కాలనీ, టేకూరుపేట కప్పలపల్లె ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేసి మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

బి.కోడూరులో వైసీపీ నుంచి 60కుటుంబాలు టీడీపీలో చేరిక

బి.కోడూరు, ఏప్రిల్ 29 : రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ధిజరగాలంటే చంద్రబాబు సీఎం అయితేనే అది జరుగుతుందని ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి, యువనాయకుడు రితీశ్‌రెడ్డి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న, అన్నారు. సోమవారం మండల పరిధిలోని బి.కోడూరు గ్రామంలో వారు కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్నను ఎంపీఅభ్యర్థి భూపేష్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం మాజీ జడ్పీటీసీ రామసుబ్బయ్య ఆధ్వర్యంలో 60 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో రమణారెడ్డి, రామచంద్రారెడ్డి, లక్ష్మిదేవి, మిషన్ దుగ్గిరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, శేషారెడ్డి, అమర్‌నాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి, పి.సుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, కొండా రామిరెడ్డి, శంకర్‌రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, దుగ్గిరెడ్డి, పవన్, వెంకటసుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, నవీన్, క్రిష్ణయ్య, పరిటాల వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



బికోడూరులో రితీష్‌రెడ్డి సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన వారు



పోరుమామిళ్లలో బొజ్జ రోశన్న గెలుపుకోసం ప్రచారంచేస్తున్నటీడీపీ, బీజేపీ నేతలు



కాశినాయన..కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయమ్మ, రితీష్‌రెడ్డి

స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలి : ఎస్పీ



నల్లపురెడ్డిపల్లెలో ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న ఎస్పీ సిద్దార్థ్ కౌశల్

పులివెందులటౌన్, ఏప్రిల్ 29: ప్రజలంతా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ అన్నారు. రానున్న సార్వత్రిక పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకుని పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె గ్రామాన్ని ఆయన పరిశీలించి ప్రజలకు ఓటు హక్కుపై భరోసా కల్పించారు. ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో నిర్భయంగా వాడుకోవచ్చు అన్నారు. ప్రజలకు అండగా పోలీస్‌శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తుందని, మే 13న జరుగుతున్న ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. సార్వత్రిక ఎన్నికలను సామరస్య, శాంతియుత వావరణంలో నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికల వేళ ఘర్షణలు, అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల్లో గోప్యత ఉంటుంది కాబట్టి ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో పలు శాఖల అధికారులతో పాటు ప్రత్యేక పోలీసు బలగాలు వస్తాయన్నారు. ఓటర్లు ఎటువంటి భయానికి లోను కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా భయభ్రాంతులకు గురిచేస్తే ఫోన్ ద్వారా పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం పులివెందుల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అసెంబ్లీ నియోజకవర్గ పోలీస్ అధికారులకు సార్వత్రిక ఎన్నికలకు పోలీసు అధికారులు, సిబ్బంది సన్నద్ధంగా, ఉండాలని ఎలాంటి ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో కార్యచరణ ప్రణాళికపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వినోద్‌కుమార్, సీఐ బాలమద్దిలేటి, ఎస్ఐ అరుణ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

దేవగుడి కుటుంబాన్ని ఎన్నికల్లో ఆదరించండి





జమ్మలమడుగు 20వ వార్డులో ఇంటింటి ప్రచారంలో చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, ఇంటింటి ప్రచారంలో ఆదినారాయణరెడ్డి సతీమణి అరుణ

జమ్మలమడుగు, ఏప్రిల్ 29: ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు దేవగుడి కుటుంబంలోని ఇద్దరినీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జమ్మలమడుగు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి కోరారు. సోమవారం జమ్మలమడుగు పట్టణంలోని 20వ వార్డులో ఆయనతో పాటు డాక్టర్ చదిపిరాళ్ల రాజేష్‌రెడ్డి, స్థానిక నేతలు ఇంటింటికి తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. మే 13న జరిగే ఎన్నికల్లో జమ్మలమడుగు అసెంబ్లీ అభ్యర్థి ఆదినారాయణరెడ్డి కమలం గుర్తుపై, అలాగే కడప టీడీపీ పార్లమెంటు అభ్యర్థి చదిపిరాళ్ల భూపేశ్‌రెడ్డి సైకిల్‌గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలన్నారు. అనంతరం సూపర్-6 పథకాల కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డులో అత్యధిక భాగం ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డులో తోల్లమడుగు ఖాదర్, జి.కె.గైబు, అచ్చుకట్ల అన్వర్, షరీఫ్, రఫి, జాకీర్, ఫక్రుద్దీన్, ప్రదీప్‌శ్రీను, అంజన్‌రావు, బ్రహ్మయ్య, గోనా పురుషోత్తంరెడ్డి, తిప్పారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీయే కూటమితో అభివృద్ధి : చదిపిరాళ్ల అరుణ

జమ్మలమడుగు పట్టంలోని వెంకటేశ్వర కాలనీలో సోమవారం ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి సతీమణి అరుణ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు సూపర్-6 పథకాల కరపత్రాలు అందజేసి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో చదిపిరాళ్ల సీతామహాలక్ష్మి, మల్లిక, తదితర మహిళలు పాల్గొన్నారు.

ముద్దనూరు: ఎన్డీయే కూటమి అభ్యర్థులు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డిని, టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డిని గెలిపించాలని ఆదినారాయణరెడ్డి తనయుడు సుధీర్‌రెడ్డి, భూపేష్‌రెడ్డి మేనమామ గోనా జయసింహారెడ్డి సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని చిన్నదుద్యాల, కొనిసేపల్లి, దేనేపల్లి, ఆరవేటిపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్డీయే కూటమి నాయకులు శివరామిరెడ్డి, లక్ష్మీనారాయణ, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ తీర్థం పుచ్చుకున్న ఎంపీటీసీ, సింగిల్‌విండో డైరెక్టర్

మండలంలోని యామవరం వైసీపీ ఎంపీటీసీ మాధవి, ఉపసర్పంచ్ లక్ష్మీరెడ్డితో పాటు 200కుటుంబాలు, చింతకుంట గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు, సింగిల్‌విండో అధ్యక్షుడు రామచంద్రుడుతో పాటు 200 కుటుంబాలు సోమవారం బీజేపీ ఎమ్మెల్యే అభ్యరి ఆదినారాయణరెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ నాయకుడు సురేంద్రనాథరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధి వేంపల్లె రోడ్డులోని ఎస్సీ కాలనీ వాసులు సోమవారం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి సమక్షంలో బీజేపీలోకి చేరారు. దాదాపు 100 కుటుంబాల వారికి ఆదినారాయణరెడ్డి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాలనీ అభివృద్ధి కోసం బీజేపీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్లుగోపాల్‌రెడ్డి, మేకల జగన్మోహనరెడ్డి, మేకల మోహన్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి , రాజగోపాల్‌రెడ్డి ,ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

వైవీయూ బీటెక్, ఎంసీఏ పరీక్ష ఫలితాలు విడుదల

కడప(ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 29: ప్రొద్దుటూరు వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల బీటెక్, ఎంసీఏ పరీక్ష ఫలితాలను వైస్‌చాన్సలర్ ప్రొఫెసరు చింతా సుధాకర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ ఈశ్వర్‌రెడ్డి విడుదల చేశారు. సోమవారం వైవీయూలో వైస్‌చాన్సలర్ చాంబరులో ఫలితాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన సివిల్ ఇంజనీరింగ్, కంప్యూటరు సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరు, మెకానికల్ ఇంజనీరింగ్, బీటెక్ ఫస్టియర్ ఫస్ట్ సెమిస్టరు పరీక్షల్లో 46.34 శాతం మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. అలాగే సెకండియర్ మొదటి సెమిస్టరులో 53.49 శాతం మది ఉత్తీర్ణత సాధించారన్నారు. సెకండియర్ ఫస్ట్ సెమిస్టరు చాయిస్ బేస్డ్ ఈ-సిస్టం విధానంలోని సివిల్, కంప్యూటరు సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్, మెకానికల్, మెటలర్జీ, మెటీరియల్ సైన్స్ టెక్నాలజీలో 60.74 శాతం మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. పీజీకి సంబంధించి ఎంసీఏ మూడో సెమిస్టరు ఫలితాల్లో 72.51 శాతం మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసరు గంగిరెడ్డి, పరీక్షల నియంత్రణ సహాయ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు వేసి న్యాయం చేయండి

● డాక్టర్ వైఎస్ సునీత



పులివెందులలో ప్రజలకు అభివాదం చేస్తున్న డాక్టర్ వైఎస్ సునీత

పులివెందుల, ఏప్రిల్ 29: దివంగత నేత వైఎస్ వివేకానందరెడ్డికి జరిగిన అన్యాయం మీకందరికి తెలుసు, ఐదేళ్లుగా న్యాయం జరగలేదు, న్యాయం జరిగే అవకాశం ఇప్పుడొచ్చింది న్యాయం చేయండి అంటూ డాక్టర్ సునీత ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం పులివెందుల పట్టణంలో ముత్యాలవారివీధి, జండామానువీధి, ఇస్లాంపురం తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచార రథం నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారం నిర్వహించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల కడప ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైఎస్ షర్మిల గెలిస్తే న్యాయం గెలుస్తుందని అభ్యర్థించారు. అలాగే పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థి ధ్రువకుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివప్రకాష్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సెప్టిక్ ట్యాంకర్ ఢీకొని ఒకరు మృతి - మరొకరికి తీవ్రగాయాలు



మృతిచెందిన పోలిశెట్టి సుబ్బరాయుడు

చెన్నూరు, ఏప్రిల్ 29: మండలంలోని రాజంపేట బైపాస్ రోడ్డు పాలెంపల్లె క్రాస్‌రోడ్డు వద్ద సోమవారం సాయంత్రం సెప్టిక్ ట్యాంకర్ ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు.. రామనపల్లెకు చెందిన పోలిశెట్టి సుబ్బరాయుడు(73), దీపం సుబ్బన్న ద్విచక్ర వాహనంపై కడప నగరానికి బయలుదేరారు. పాలెంపల్లె క్రాస్‌రోడ్డు వద్ద రోడ్డు దాటుతుండగా కడప నగరం నుంచి ఆలంఖాన్‌పల్లె ఇర్కాన్ సర్కిల్ వైపు వేగంగా వస్తున్న సెప్టిక్ ట్యాంకర్ వీరిని ఢీకొంది. దీంతో సుబ్బ రాయుడు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, సుబ్బన్న తీవ్ర గాయాల పాలయ్యాడు. సుబ్బన్నను చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ ఉపాధి హామీ కూలి మృతి

పులివెందుల, ఏప్రిల్ 29: తొండూరు మండలంలోని గోటూరు గ్రామానికి చెందిన లింగాల రత్నారెడ్డి అనే ఉపాధి హామీ కూలి మృతిచెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 13వ తేదీన గోటూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులకు వెళ్లిన రత్నారెడ్డి ఎండవేడిమికి కళ్లుతిరిగి పడిపోయాడు. స్పృహ కోల్పోయిన రత్నారెడ్డిని హుటాహుటిన మెరుగైన వైద్యం కోసం కడపలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు.


అక్కడ బ్రెయిన్‌లో బ్లడ్‌క్లాట్ అయిందని ఆపరేషన్ చేశారు. అనంతరం ఇంటికి తీసుకొచ్చారు. సోమవారం మధ్యాహ్నం 12.30కు మృతిచెందినట్లు బంధువులు తెలిపారు.

దాహం తీరేనా...

- యూసీఐ గ్రామాల్లో కలుషితమవుతున్న తాగునీరు
- పూర్తి కాని ఎత్తిపోతల పథకం పనులు
- మూడేళ్లకు 30 శాతమే పూర్తి
- పునాది దశలోనే పంప్‌హౌస్
- స్వచ్ఛమైన నీటికోసం అల్లాడుతున్న ప్రజలు



వేములలోని యురేనియం కర్మాగారం



కడప, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): పులివెందుల... సాక్షాత్తు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గం. ఇక్కడికి సమీపంలోని యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (యూసీఐఎల్) పరివాహక గ్రామాలైన ఏడు గ్రామాలలో కలుషిత నీరు తాగలేక ప్రజలు అల్లాడిపోతున్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ గ్రామాల ప్రజలకు స్వచ్ఛమైన అందించాలనే ఉద్దేశ్యంతో సీబీఆర్ వద్ద మూడేళ్ల క్రితం ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించారు. అయితే ఇప్పటి వరకు 30 శాతం కూడా పూర్తికాలేదు. దీంతో యూసీఐ గ్రామాల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది.

యూసీఐఎల్ గ్రామాలలో టెయిలింగ్ పాండ్ వల్ల భూగర్భజలాలు పూర్తిగా కలుషితమై బోరుబావులలో వర్ధాలు కలుస్తున్నాయి. ఈ కారణంగా పంట పొలాలు దెబ్బతింటున్నాయి.. ఈ నీరు తాగుతుంటే మనుషులతో పాటు పశువులకు పలు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పులివెందులకు సమీపంలోని యూసీఐ గ్రామాలకు స్వచ్ఛమైన తాగు, సాగునీరు అందించడమే లక్ష్యంగా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజయర్వాయర్ నుంచి ప్రత్యేక ఎత్తిపోతల పథకాన్ని చేపట్టింది. 2021 జూన్ నెలలో దాదాపు రూ.1113 కోట్లతో పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా దాదాపు 48 కిలో మీటర్ల పైప్‌లైన్ ఏర్పాటు చేయాల్సి ఉంది. అలాగే గిడ్డంగివారిపల్లె వద్ద దాదాపు టీఎంసీ నీటిని నిల్వ చేసే రిజర్వాయర్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇక లింగాల మండలంలో దాదాపు 15 గ్రామాలకు నీటిని మళ్లించే ఎత్తిపోతల పథకాలు కూడా ఉన్నాయి. మూడేళ్లలో ఈ పనులు పూర్తి చేయాల్సి వుంది. కానీ కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి మూడేళ్లు గడుస్తున్నా 30శాతం పనులు కూడా పూర్తి చేయలేదు. 48 కిలో మీటర్ల మేర పైప్‌లైన్లు నిర్మించాల్సి ఉంటే.. కేవలం 10 కిలోమీటర్లు మాత్రమే పనులు పూర్తి చేశారు.

గిడ్డంగివారిపల్లె వద్ద రిజర్వాయర్ పనులు దాదాపు పూర్తి కావచ్చినా.. సీబీఆర్ వద్ద నిర్మించాల్సిన పంప్‌హౌస్ విషయానికొస్తే పునాది దశలో ఉంది. ఇక ల్యాండ్ అక్విజిషన్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. మరో రెండు నెలల్లో ప్రభుత్వం విధించిన గడువు పూర్తి కావస్తోంది. ఇప్పటి వరకు రూ.1113 కోట్ల పనులకుగాను రూ.270 కోట్లు ఖర్చు చేసినట్లు ఓ అధికారి పేర్కొన్నారు. ఈ పనులు పూర్తికావడానికి ఇంకా ఎన్నిరోజులు సమయం పడుతుందని ఆంధ్రజ్యోతి ప్రశ్నిస్తే... ల్యాండ్ అక్విజిషన్ పనులు పూర్తయితే తప్ప ఎప్పటికి పూర్తవుతాయో చెప్పలేని పరిస్థితి ఉందని తెలిపారు. పైప్‌లైన్ ఏర్పాటు చేసేందుకు ఫారెస్టు క్లియరెన్స్ కూడా రావాల్సి ఉంది. ఫారెస్టు క్లియరెన్స్ వస్తే తప్ప పంప్‌హౌస్ నిర్మాణం పూర్తై పైప్‌లైన్ ఏర్పాటు చేసే పరిస్థితులు లేవని తెలిపారు.

టీడీపీ ప్రచార రథం అద్దాలు ధ్వంసం

● పరస్పర ఫిర్యాదులు ● కేసు నమోదు

కడప(క్రైం), ఏప్రిల్ 29: కడప నగరం రామాంజనేయపురంలోని శ్రీరామ్‌నగర్‌కు చెందిన ఓ ఇంటి వద్ద టీడీపీకి చెందిన ప్రచార రథంలోని పాటల విషయమై స్థానిక ఇంటి యజమాని, ప్రచార రథం డ్రైవరుకు మధ్య చిన్నపాటి వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో స్థానికుడు చంద్రహాస్ రాయి తీసుకుని ప్రచార రథం వాహనం అద్దంపై విసరడంతో అద్దం పగిలింది. ఈ విషయమై ఇరువర్గాలు పరస్పర ఫిర్యాదులు చేసుకోవడంతో ఇరువురు ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేశారు. రిమ్స్ సీఐ రామచంద్ర వివరాల మేరకు.. శ్రీరామ్‌నగర్‌లో చంద్రకాంత్ ఇంటివద్ద పెళ్లి వేడుకలు జరుగుతున్నాయి. అదే సమయంలో టీడీపీకి చెందిన ప్రచార రథం అక్కడకు చేరుకుంది. ప్రచార రథంలో మైకుసౌండ్ ఎక్కువ వస్తుండడంతో ఆ ఇంటి యజమాని పెళ్లి వేడుకలు జరుగుతున్నాయని, కాస్త సౌండ్ తగ్గించాలంటూ సూచించారు. దీంతో డ్రైవర సుధాకర్, ఇంటి యజమాని చంద్రకాంత్ మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో చంద్రకాంత్ రాయి తీసుకుని వాహన అద్దంపై విసరడంతో అద్దం ధ్వంసమైనట్లు తెలిపారు. ఇరువురు ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేశామని, కేవలం పెళ్లి వేడుకల కారణంగా సౌండ్ విషయమై ఇరువురి మధ్య మాటా మాటా పెరిగి గొడవ జరిగింది తప్ప, ఈ సంఘటనకు రాజకీయ పార్టీలకు ఎలాంటి సంబంధం లేదని సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి



రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ప్రసాద్‌బాబు

నందలూరు, ఏప్రిల్ 29: కారు ఢీకొనడంతో ఓ వృద్ధుడు మృతి చెందాడు. హైదరాబాదు నుంచి తిరుపతికి వెళుతున్న కారు, పుల్లంపేట నుంచి కడపకు వెళుతున్న మోపెడ్‌ను ఢీకొనడంతో యాపరాల ప్రసాద్‌బాబు (60) అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కడప ఆర్టీసీ కాలనీకి చెందిన వ్యక్తిగా గుర్తించారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ మహమ్మద్ అబ్దుల్ జహీర్ పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వన్‌స్టాప్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

● సీనియర్ సివిల్ జడ్జి బాబాఫక్రుద్దీన్



రిజిస్టర్లను పరిశీలిస్తున్న జడ్జి బాబాఫక్రుద్దీన్

కడప(రూరల్), ఏప్రిల్ 29: ఆపదలో ఉన్న మహిళలు వన్‌స్టాప్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ సెక్రటరీ బాబాఫక్రుద్దీన్ పేర్కొన్నారు. సోమవారం రిమ్స్ ఆవరణంలోని వన్‌స్టాప్ సెంటర్‌ను విజిట్‌చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుగూ వన్‌స్టాప్ సెంటర్ ద్వారా పలు రకాల సేవలను అందించడం జరుగుతోందన్నారు. ఇక్కడ చట్టపరమైన సలహాలు, పోలీస్ సహాయం, మానసిక సలహాలు, వైద్యసహాయం, తాత్కాళిక ఆశ్రయం లాంటి సేవలు ఉంటాయన్నారు. గృహహింస, అత్యాచారాలు, లైంగిక వేదింపులు, యాసిడ్‌దాడులు, మహిళ అక్రమరవాణా, బాలలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, కిడ్నాప్, సైబర్ నేరాలు, వరకట్న వేదింపులు తదితర వాటిపై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. అనంతరం వన్‌స్టాప్ సెంటర్‌లోని రిజిస్టర్లను పరిశీలించారు.

ఖాతాదారులకు నాణ్యమైన సేవలు

● ఏపీజీబీ జనరల్ మేనేజర్ సత్యప్రకాష్ సింగ్

కడప(మారుతీనగర్), ఏప్రిల్ 29: తమ బ్యాంక్ ఖాతాదారులకు నాణ్యమైన సేవలను అందించడమే లక్ష్యంగా మున్ముందుకు సాగుతున్నట్లు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ (ఏ.పి.జి.బి) స్పాన్సర్ బ్యాంక్ అయిన కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ సత్యప్రకాష్ సింగ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మరియాపురం సమీపంలో గల ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంక్ అందిస్తున్న డిపాజిట్లపై అధిక వడ్డీని, అన్ని రకాల సాంఘీక సంక్షేమ పథకాలను, ఆధునిక సాంకేతిక మాధ్యమాలు, ఆకర్షణీయమైన వడ్డీ రేట్లతో అన్ని రకాల రుణ సదుపాయాలను ఖాతాదారులకు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇదిలా వుండగా ఇతర వాణిజ్య బ్యాంకులతో సమానంగా డిజిటలైజేషన్ ప్రక్రియలో తమ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ముందుకు కొనసాగుతున్నదన్నారు. ప్రధానంగా బ్యాంక్ సర్వతోముఖాభివృద్ధికి సిబ్బంది నిజాయితీగా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు. సమావేశంలో బ్యాంక్ జీఎం కె.విజయ బాస్కర్, ఆర్.గిరి, పి.ఆర్. పడగెట్వార్, సంజీవప్ప, పి.రాజేంద్రన్, రంజిత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న సత్యప్రకాష్‌సింగ్